
జమలాపురం శ్రీవారికి

సర్వాంగాభిషేకం

ఎర్రుపాలెం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): జమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం అర్చకులు సర్వాంగాభిషేకం నిర్వహించి ముత్యాలకవచాన్ని అలంకరించారు. ఆలయ అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున పంచామృతాలు, సుగంధద్రవ్యాలతో సర్వాంగాభిషేకం నిర్వహించి ముత్యాల అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవాలను పల్లకీలో ఊరేగించి కల్యాణ వేదిక వద్దకు చేర్చి నిత్యకల్యాణం నిర్వహించారు. భక్తులకు ఉచితంగా అన్నవితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, సీనియర్ అసిస్టెంట్ సోమయ్య, జూనియర్ అసిస్టెంట్ ఇరుకులపాటి కృష్ణప్రసాద్, అర్చకులు రాజీవ్‌శర్మ, మురళీమోహన్‌శర్మ, దేవాలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆంధ్రజ్యోతి



ANDHRAJYOTHY
ఖమ్మం
KHAMMAM
ఆదివారం 12 అక్టోబరు 2025

ఆహా.. ఏమి రుచి

సండే స్పెషల్ SUNDAY SPECIAL

- అక్కడ టిఫిన్ తినాలంటే క్యూ కట్టాల్సిందే..
- ఏదైనా ప్లేట్ రూ.10
- రాజీలేని శుచి, రుచి
- ఖమ్మం వాసులకు 46ఏళ్లుగా నోరూరిస్తున్న టిఫిన్ సెంటర్



7

కస్తూరమ్మ (కళ్యాణి) టిఫిన్ సెంటర్ అంటే తెలియని నగరవాసి వారు ఉండరు ఆ ప్రాంతంలో. గత 46 ఏళ్లుగా నడుస్తోంది మరి. ఇక్కడ టిఫిన్ ధర ఎక్కువ ఉంటుంది అనుకుంటున్నారేమో.. కేవలం రూ.10 మాత్రమే. ఏ టిఫిన్ అయినా అంతేనండి. ఖమ్మం నగరంలోని 25వ డివిజన్‌లో కుమ్మరవారి వీధిలో ఉంటుందీ టిఫిన్ సెంటర్.



పాపికొండలకు వెళ్లే బోట్లు ఇవే (ఫైల్)

'పాపికొండలు' పర్యాటకానికి

గ్రీన్ సిగ్నల్

- 3 నెలల తరువాత ప్రారంభమవుతున్న పర్యాటక సందడి
- గండిపోచమ్మ ఫెర్రీ పాయింట్ నుంచి పునఃప్రారంభం
- పోచారం వైపు నుంచి ఈ వారంలో షురూ..
- పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750

వివరాలు : 7లో

'ఓట్ చోరీ'పై ఉద్యమం ఉధృతం

- ఒకేరోజు ఇంటింటికీ వెళ్లి సంతకాలు తీసుకోండి
- సమష్టిగా కదిలి.. ఖమ్మం నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలపాలి
- ఇదే అవకాశంగా.. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించండి
- నాయకులు, కార్యకర్తలకు మంత్రి తుమ్మల పిలుపు



ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపుమేరకు ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయాలని, ఒకేరోజు ఇంటింటికీ వెళ్లి సంతకాలను సేకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో శనివారం నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి తుమ్మల ప్రసంగించారు. రాహుల్‌గాంధీ దేశ ప్రజల ఆత్మగౌరవం కాపాడేందుకే సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారని, ఓట్ చోరీపై ఉద్యమంలో ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర కాంగ్రెస్‌కు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అందరూ సమష్టిగా కదిలి ఆదివారం ఒకేరోజు ఖమ్మం నియోజకవర్గంలో సంతకాల సేకరణ చేయాలన్నారు. బీజేపీ రాజ్యాంగ విరుద్ధంగా వికృత చేష్టలు సాగిస్తోందని, రాజ్యాంగబద్ధ సంస్థలను తన చేతుల్లోకి తీసుకుని ఓట్ల తొలగింపుతో అధికారంలోకి వస్తోందని, ఇలా అనేక రాష్ట్రాల్లో ఓట్ల తొలగింపు, దొంగ ఓట్లు వేసుకోవడం లాంటి వాటిని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. ఈ క్రమంలో ఏఐసీసీ దేశవ్యాప్త పిలుపు మేరకు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 350పోలింగ్ బూత్‌లపరిధిలోని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు ఓటు చోరీపై వివరించి.. సంతకాలు సేకరించాలని, ఇదే అవకాశంగా నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఇక రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిప్రభుత్వం ఎంతో కృషిచేసిందని, అయినా వచ్చిన ఆటంకాలు తొలగించేందుకు సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు ప్రయత్నిస్తోందన్నారు. 42శాతం రిజర్వేషన్లతోనే రాష్ట్రంలో అతిత్వరలో ఎన్నికలు నిర్వహించి తీరుతామని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు, నాయకులు శ్రమించాలని సూచించారు. ప్రతీ ఒక్కరు (మిగతా 6వ పేజీలో)

రైతును రాజును చేయటమే

ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం..

- ఎక్కడా తగ్గకుండా అభివృద్ధి చేస్తున్నాం..
- అప్పులకుప్ప చేసిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడుపుతున్నాం
- మా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..
- రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ముజ్జుగూడెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

నేలకొండపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రైతును రాజును చేయటమే లక్ష్యంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు పోతోందని పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం, పైనంపల్లి గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 25 లక్షల మంది రైతులకు రూ.21వేల కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతలను రుణవిముక్తులను చేశామన్నారు. 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టిందని, అప్పుల కుప్పగా మార్చిందని విమర్శించారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా.. సంక్షేమంలో ఎక్కడా రాజీ పడకుండా, అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డును కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక కొత్త రేషన్‌కార్డులను ఇవ్వటంతో పాటుగా, కొత్త పేర్లను కార్డుల్లో చేర్చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. ఏ గేదెకు గడ్డి వేస్తే పాలిస్తదో, పాలిచ్చే గేదె లాంటి ఇందిరమ్మ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, నంబూరి రామారావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, ఉసిరికాయల శ్రీనివాసరావు, యడవల్లి సైదులు, షైసా శంకర్, దండా పుల్లయ్య, దండా సత్యనారాయణ, గోళ్ల శ్రీనివాసరావు, కుక్కల హనుమంతరావు, అధికారులు పాల్గొన్నారు.



కత్తులు దూస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

- రెండు వర్గాలుగా చీలిన 'పేట' బీఆర్ఎస్
- మూడేళ్లుగా మండల అధ్యక్షుడి నియామకం లేకపోవడంతో విభేదాలు
- 'స్థానికం' తర్వాత మారనున్న రాజకీయ పరిణామాలు
- మెచ్చా, తాటి తీరుతో కార్యకర్తల్లో అయోమయం 6

ఖమ్మం ఎఫ్ఆర్‌వో సస్పెన్షన్

- అటవీశాఖ అక్రమ పర్మిట్లలో మూడో వికెట్ 7
- విచారణలో ఎక్కడా తగ్గని డీఎఫ్‌వో సిద్ధార్థవిక్రమ్‌సింగ్
- మధిర ఎఫ్ఆర్‌వో శ్రీనివాసరెడ్డికి ఇన్‌చార్జ్ బాధ్యతలు

19న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు 6

ఏజెన్సీ అభివృద్ధిపై

దుమ్ము!

- ఇసుక క్వారీలు, లారీలతో ప్రజల ఇబ్బందులు
- డీసిల్టేషన్ పేరిట ఇసుక అమ్మకాలు
- ఇష్టారీతిన వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు
- చర్ల, భద్రాచలం, వెంకటాపురం రోడ్లు ధ్వంసం
- నరకం చూస్తున్న ప్రజలు



చర్ల ప్రధాన రోడ్డులో నిలిచిన ఇసుక లారీలు

చర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఇసుక క్వారీలకు ఇష్టారీతిన ఇస్తున్న అనుమతులు.. ఇసుక రవాణాకు రాకపోకలు సాగిస్తున్న వందలాది లారీలతో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి 'దుమ్ము' బారుతోంది. దీంతో ఇప్పటికే భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధిలో 20 ఏళ్లల వెనక్కి పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రద్దీతో చర్ల, దుమ్ముగూడెం, వెంకటాపురం మార్గంలోని పలు గ్రామాల ప్రజలు నరకం చూస్తున్నారు. వ్యాపారులు బోరున విలపిస్తున్నారు. లారీల ప్రమాదాలతో పశువులు, నక్కలు, కుక్కలు, కోళ్ల మృతి చెందతున్నాయి. ఏజెన్సీలో ఇంత దారుణ దుస్థితి ఉన్నా కలెక్టర్ సహా ఉన్నతాధికారులెవరూ కన్నెత్తి చూడటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికే పరిస్థితి ఇలా ఉంటే టీఎస్ఎండీసీ అధికారులు మరి కొన్ని ర్యాంపులకు అనుమతులు ఇవ్వడం పట్ల ఆక్షేపణలు వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు.. తాము బతకాలా చావాలా అంటూ ప్రశ్నిస్తున్నారు.



దుమ్మురేపుతున్న లారీలు

డీసిల్టేషన్ పేరుతో క్యారీలకు అనుమతులు

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. కానీ దాని పేరుతో డీసిల్టేషన్ (పూడికతీత) తీయాలంటూ టీఎస్ఎండీసీ అధికారులు చర్ల మండలంలో ఇష్టానుసారంగా ఇసుక క్యారీలకు అనుమతులిచ్చారు. ప్రస్తుతం చర్ల మండలం కుదునూరు నుంచి సుబ్బంపేట వరకు సుమారు 6 ర్యాంపులు నడుస్తున్నాయి. ఒక్కో క్యారీలో 6 నుంచి 10 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా ఇసుక తీసేందుకు అనుమతులున్నాయి. ఏపీ, తెలంగాణకు చెందిన పలువురు వ్యాపారులు ఇసుక వ్యాపారాలు సాగిస్తున్నారు. ప్రతీ ఇసుక క్యారీకి నిత్యం వందల సంఖ్యలో లారీలు వస్తున్నాయి. చర్ల, భద్రాచలం, వెంకటాపురం రోడ్లపై వాటిని వరుసగా (మిగతా 6వ పేజీలో)

కొందరి తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు

నల్లపు దుర్గాప్రసాద్, టీపీసీసీ సభ్యుడు

రాష్ట్ర ప్రభుత్వం పేద, గిరిజనుల అభివృద్ధికి ఇసుక క్యారీలను మంజూరు చేసింది. కానీ కొందరు కాంట్రాక్టర్లు ఇష్టానుసారం ఇసుక అమ్మకాలు చేస్తున్నారు. రోడ్లు, ఇతర సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని టీఎస్ఎండీసీ ఇసుక అమ్మకాలు సాగించాలి. పార్కింగ్‌లేని దగ్గర అమ్మకాలు నిలుపుదల చేయాలి. అలాగే ఇష్టారీతిన వ్యవహరించే కాంట్రాక్టర్లు, రవాణను నియంత్రించాలి. పేద, మధ్య తరగతి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకోవాలి. అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. ఇప్పటికైనా అధికారులు క్వారీ సామర్థ్యం, అక్కడ ఉన్న స్థలం ఆధారంగా ఆన్‌లైన్ పెట్టాలి.

నేడు ఆయిల్‌ఫెడ్ అధికారులకు సన్మానం

- ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన నేపథ్యంలో సత్కరించనున్న రైతులు
- హాజరుకానున్న మంత్రి తుమ్మల, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా, ఎమ్మెల్యే జారే
- వివరాలు వెల్లడించిన ఆయిల్‌పామ్ రైతు సంఘం నాయకులు



ఆలపాటి రామచంద్రప్రసాద్

దమ్మపేట, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): టీఎస్ ఆయిల్‌ఫెడ్ ఫ్యాక్టరీల్లో ఈ ఏడాది ఉత్పత్తి లక్ష్యమైన మూడు లక్షల టన్నుల క్రషింగ్‌ను.. ఇంకా నెలరోజులు గడువుండగానే అధిగమించారు. ఇందుకు గాను ఆయిల్‌ఫెడ్ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తూ ఆదివారం ఉదయం 10గంటలకు దమ్మపేట మండలం అప్పారావుపేట ఫ్యాక్టరీలో ఆయిల్‌పామ్ రైతులు వారిని సన్మానించనున్నారు. ఈ వివరాలను టీఎస్ ఆయిల్‌పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు (మిగతా 6వ పేజీలో)



ఐద్వా మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి

మహిళా హక్కులను కాపాడుకుందాం

ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి

ఖమ్మం అర్బన్ అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మహిళా హక్కులను కాపాడటంలో ఐద్వా కార్యకర్తలు చురుగ్గా ఉండాలని ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్లభారతి అన్నారు. ఐద్వా జిల్లా నాలుగో మహాసభ పత్తిపాక నాగసులోచన, షేక్ మొహరున్నీసా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో ముందున్నప్పటికీ వారిపై వేధింపులు, లైంగిక దాడులు వివక్ష నేటికీ కొనసాగుతుండటం శోచనీయం అన్నారు. మహిళలపై వేధింపులను వ్యతిరేకిస్తూ ఐద్వా ఉద్యమించాలన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ, మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళా వివక్ష అధికంగా ఉందన్నారు. మతం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజలను విడదీస్తూ కుళ్ల రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. 2026 జనవరి 25నుంచి30 వరకు జరిగే ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలన్నారు. సభలో ఐద్వా నాయకులు కత్తుల అమరావతి, గుడిమెట్ల రజిత, ఫరీదా, అమీనా,బీబీ, నాగమణి, పద్మ,పావని, కుమారి, మంగ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కమిటీ ఎన్నిక

మహాసభల సందర్భంగా ఐద్వా ఖమ్మం డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ కమిటీ అధ్యక్షురాలిగా భాగం అజిత, కార్యదర్శిగా పత్తి పాక నాగసులోచన, ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

రెండు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి కృషి

- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): పాల్వంచ అభివృద్ధే మొదటి ప్రాధాన్యతని, మరో రెండు విద్యుత్ప్లాంట్ నిర్మాణానికి ప్రయత్నాలు ఫలిస్తున్నాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. శనివారం కేటీపీఎస్ అధికారులతో సమావేశమై సద్యాసాధ్యాలపై చర్చించారు. కేటీపీఎస్ 7వదశ సీఈ శ్రీనివాసబాబు, 5, 6దశల సీఈ ప్రభాకరరావుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 800 మెగావాట్ల సమర్థ్యం కలిగిన రెండు యూనిట్లను కొత్తగా నిర్మాంచాలని జెన్కో నిర్ణయించడం, ప్రాథమిక నివేదిక తయారీ బాధ్యతను ఢిల్లీకి చెందిన కంపెనీకి అప్పగించడం శుభపరిణామమన్నారు. పాల్వంచ నుంచి ఎంతోమంది కార్మికులు వలస వెళ్లడం తనను బాదించిందని, నూతన ప్లాంట్ల నిర్మాణం జరిగితే ఎంతోమందికి ఉపాధి అవకాశాలు వస్తాయని, అందుకే పవర్ ప్లాంట్ల సాధన కోసం కృషి చేస్తున్నానని అన్నారు. ఈ క్రమంలోనే తాను ఇప్పటి వరకూ అధిరకారులకు, ప్రజాప్రతినిధులకు కలిపి మొత్తం 13వినతులు అందించానని, ప్లాంట్ల నిర్మాణం జరిగే వరకూ విశ్రమించనని అన్నారు. ప్లాంట్ల నిర్మాణానికి పాల్వంచ కేంద్రంగా కావలసిన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్ పరిణామాలన్నీ పాల్వంచ అభివృద్ధికి దోహద పడతాయన్నారు. ఈ సామవేశంలో కేటీపీఎస్ 7వ దశ ఎస్ఈ యుగపతి, ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్, సాధన సమితి కన్వీనర్ జమ్ముల సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

కత్తులు దూస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

- రెండు వర్గాలుగా చీలిన 'పేట' బీఆర్ఎస్
- మూడేళ్లుగా మండల అధ్యక్షుడి నియామకం లేకపోవడంతో విమర్శలు
- స్థానిక ఎన్నికల తరువాత మారనున్న రాజకీయ పరిణామాలు
- మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు తీరుతో కార్యకర్తల్లో అయోమయం



అశ్వారావుపేట, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీలో విభేదాలు రోడ్డెక్కాయి. మొన్నటి వరకు అంతర్గతంగా ఉన్న ఈ గొడవలు ఇటీవల ఒక్కసారిగా బ్లాస్ట్ అయ్యాయి. మాజీఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, మెచ్చా నాగేశ్వరరావు తీరుతో కార్యకర్తల్లో అయోమయం నెలకొంది. బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావుతో పాటు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఒంటెత్తుపోకడలు పోతున్నారని, రాజకీయాల్లో ఎంతో సీనియర్ని రెండు దపాలుగా ఎమ్మెల్యేని, ట్రైకార్ ఛైర్మన్గా చేసిన తనకు కనీసగౌరవం, ఆహ్వానాలు ఉండటం లేదని, ఇదే పరిస్థితి కొనసాగితే తిరుగుబాటు తప్పదని తాటి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రెస్మీట్ పెట్టి మరీ ధ్వజమెత్తారు. దీనికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, జిల్లాఅధ్యక్షుడు రేగా కాంతారావు కౌంటర్ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తే చర్యలు ఉంటాయని, ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదంటూ హెచ్చరించారు.

మండల అధ్యక్ష పదవి ఖాళీ

ఇద్దరి నాయకుల తీరుతో పార్టీలో విభేదాలు బహిరంగమవ్వడంతో పార్టీ క్యాడర్ రెండువర్గాలుగా విడిపోయాయి. ఇదేసమయంలో గతఎన్నికల ముందు ఖాళీ అయిన అశ్వారావుపేట బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవి దాదాపుగా మూడేళ్లు కావస్తున్నా పూర్తి చేయలేకపోయారనే విమర్శలు వెలువడుతున్నాయి. మండల అధ్యక్ష పదవి విషయమై మండలలోని ముఖ్యనేతల మధ్య విభేదాలు పొడచూపాయి. దీని ప్రభావం ఆసుపాకలో జరిగిన కార్యకరత్తల సమావేశంపై పడింది. ముఖ్య నేతలు అనేక మంది ఈ సమావేశాన్ని బహిష్కరించి నిరసనను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీనే మాదని, తరువాత పార్టీలోకి వచ్చిన వారు చీమల పుట్టలో దూరి పాగావేసిన చందాన వ్యవహరిస్తున్నారని హెచ్చరించారు.

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ

స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ, మరో మూడేళ్లలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు క్యాడర్ సమాయత్తమవుతున్న వేళ పార్టీలో ఇద్దరు మాజీలు మధ్య విభేధాలు ఏ పరిణామాలకు దారి తీస్తాయో అనే ఆందోళన కనిపిస్తోంది.ఇదేసమయంలోరానున్న రోజుల్లో జరిగే నియోజకవర్గాలపునర్విభజన, మహిళా రిజర్వేషన్లు, పక్క రాష్ట్రంలోని రాజకీయ పరిణామాల ప్రభావం ఏవిధంగా ఉంటాయోనని చర్చజరుగుతోంది. ముఖ్యం గా వివిధ పార్టీల్లో ఉన్న తెలుగుదేశం అభిమానులు చర్యలు ఏ విధంగా ఉంటాయో అంతుబట్టని విధంగా ఉన్నాయి. ఇదే జరిగితే పూర్వంలో తెలుగుదేశంతో అనుబంధం కలిగిన ఈ ఇద్దరు మాజీలు ఎవరైనా అటువైపు మొగ్గు చూపుతారా అనేప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇప్పటికపుడు దీనిపై ఎలాంటి కదలికలు లేకపోయినప్పటికీ ఏపీకి సరిహద్దుగా ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ రాజకీయాల్లో వీటిప్రభావం భవిష్యత్లో ఉండే అవకాశాలు లేకపోలేదు.ఈ నేపథ్యం లో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ కూడా ఎటు మొగ్గితే ఏపరిణామాలు జరుగుతాయోమేనని ఆచూతూచి వ్యవహరిస్తున్నారు. కొంద రు పరిణామాలను గనిస్తుండగా మరి కొందరు ఇద్దరితోను సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు.

ప్రజాస్వామ్యయుతంగా పార్టీ అధ్యక్షుల ఎన్నిక

- ఈనెల 19వరకు నియామక ప్రక్రియ
- ఏఐసీసీ పరిశీలకుడు, ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మహేంద్రన్



మాట్లాడుతున్న మహేంద్రన్

ఖమ్మంసంక్షేమవిభాగం, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా పటిష్టమైన కాంగ్రెస్ పార్టీ నిర్మాణం కోసం పార్టీ అధ్యక్షుల పదవులకు ప్రజాస్వామ్యయుతంగా నియామక ప్రక్రియ జరుగుతుందని ఏఐసీసీ పరిశీలకుడు ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మహేంద్రన్ తెలిపారు. కాంగ్రెస్, జిల్లా, నగర అధ్యక్షులతో కలిసి శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ జిల్లా, నగర అధ్యక్ష పదవులకు ఎటువంటి కండిషన్లు లేవని సాధారణ కార్యకర్త నుంచి ప్రజాప్రతినిధుల వరకు దరఖాస్తులు చేసుకునే ప్రజాస్వామ్యం ఉందన్నారు. ఈనెల 19 వరకు నియామక ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ప్రతీ నియోజకవర్గంలోను వెయ్యిమంది కార్యకర్తల అభిప్రాయసేకరణ చేస్తామన్నారు. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా ఒక టీపీసీసీ పరిశీలకులను కేటాయించామని వివరించారు. ఈనెల12నఖమ్మం నియోజకవర్గం, 14న పాలేరు నియోజకవర్గం, 15నసత్తుపల్లి నియోజకవర్గం, 16నవైరా, 17న మధిర నియోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. 18న అన్ని నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని, 19న జిల్లానగర అధ్యక్ష పదవుల దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. నియ మితుల వివరాలు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రకటిస్తుందన్నారు. ప్రస్తుతం పనిచేసే వారు కూడా దరఖాస్తులు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు శ్రావణ్ కుమార్రెడ్డి, రాజీవ్రెడ్డి, రవళిరెడ్డి, సక్కిలం రాజేశ్వరరావు, నగర కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రాయల నాగేశ్వరరావు, జిల్లాఎస్సీ సెల్అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కిషాన్ సెల్ అధ్యక్షుడు మెక్కశేఖర్గౌడ్, మైనార్టీసెల్ అధ్యక్షుడు హుసేన్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

19న రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏసీపీ

ఖమ్మంక్రైం,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ చెస్ అసోషియేషన్ సహకారంతో ఖమ్మంలో ఈనెల19న టీటీడీ కల్యాణ మండపంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు టి.వీరన్న తెలిపారు. శనివారం పోటీలకు సంబంధించిన పోస్టర్స్ను నగరంలోని ఏసీపీకార్యాలయంలో ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి ఆవిష్కరించారు. విజేతల్లో ఐదుగురికి రూ.10వేల నగదు బహుమతి అందజేస్తామన్నారు. పోటీలో పాల్గొన్న వారికి ప్రశంశాపత్రం తోపాటు ట్రోఫీ అందిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 8328102378, 9491357631 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

డీసీసీబీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి

డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని

ఖమ్మంమార్కెట్, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): డీసీసీబీ అబివృద్ధికి బ్యాంక్ ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని డీసీసీబీ మాజీ ఉపాధ్యక్షుడు ఉమ్మినేని కోటయ్య పేర్కొన్నారు. శనివారం నగరంలోని బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో జరిగిన డీసీసీబీ ఉద్యోగుల అసోసియేషన్(బీఈఎఫ్ఐ) సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంక్ అభివృద్ధికి పాటు పడే ఉద్యోగుల సమస్యలు సైతం పరిష్కరించాలని విన్నవించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆర్థిక మనుగడకు ఉద్యోగులు పలు సూచనలు చేశారు. సమావేశంలో బీఈఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవీందర్, గౌరవాధ్యక్షుడు నున్నా సుందర్రావు, మాజీ అధ్యక్షుడు మంగపతిరావు, బ్యాంక్ డైరెక్టర్లు పునకొల్లు రాంబ్రహ్మం, జనగం కోటేశ్వరరావు, సీఐటీయూ రాష్ట్రఉపాధ్యక్షుడు మధు, జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు, నాయకులు నాదం, ఎంపీ చౌదరి, మోహన్రావు, ప్రభాకర్, ఉమామహేశ్వరరావు, హంజా, శ్రీవాణి, కవిత ఉన్నారు.



మాట్లాడుతున్న ఉమ్మినేని కోటయ్య

నేడు ఆయిల్ఫెడ్ అధికారులకు సన్మానం

(5వ పేజీ తరువాయి)

ఆలపాటి రామచంద్ర ప్రసాద్ తెలిపారు. శనివారం దమ్మపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2024-2025 ఆయిల్ ఇయర్కు మూడు లక్షల పామాయిల్ గెలల క్రషింగ్ లక్ష్యాన్ని ఆయిల్ఫెడ్ పెట్టుకుందని, అయిల్ ఇయర్ ఈ నెలాఖరుకు పూర్తి కానుండగా.. మరో 20 రోజులు ముందుగానే శనివారం నాటికి 3,00,763.28 మెట్రిక్ టన్నుల ఎఫ్ఎఫ్బీ నమోదైందన్నారు. ఇప్పటి వరకు ఉత్పత్తిని పరిశీలిస్తే ఓఈఆర్ 19.92వరకు వచ్చిందని, నెలాఖరు వరకు 20శాతానికి ఓఈఆర్ చేరే అవకాశం ఉందన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఆయిల్ఫెడ్ అధికారులు, సిబ్బంది చేసిన కృషిని అభినందిస్తూ టీఎస్ ఆయిల్పామ్ ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించాలని నిర్ణయించామని ప్రసాద్ తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ ఉద్యాన శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరు కానున్నట్లు ఆయన ప్రకటించారు. పామాయిల్ రైతులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో దొడ్డ ప్రసాద్, కేవీ సత్యనారాయణ, మన్నెం అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

'ఓట్ చోరీ'పై ఉద్యమం ఉధృతం

(5వ పేజీ తరువాయి)

క్రమశిక్షణతో కలిసి మెలిసి పనిచేయాలన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్నాయక్, రాష్ట్ర గిడ్డంగులు సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మంమేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్జావీద్,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళి తదితరులు మాట్లాడుతూ బీజేపీ ఓట్ల చోరీ ద్వారా ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తోందని, ఓట్ల తొలిగింపుతో గెలిచేందుకు అనేక రాష్ట్రాల్లో చేస్తున్న ప్రయత్నాల గురించి ప్రజలకు వివరించాలని, సంతకాలు సేకరణ ద్వారా ప్రజలను చైతన్యపరచాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఖమ్మం నియోజకవర్గం మోడల్గా అభివృద్ధి సాధిస్తుందని, రోడ్ల విస్తరణ, నగర సుందరీకరణ, మెడికల్ కళాశాల, గోళ్లపాడు ఛానల్ ఆధునికీకరణ, కొత్తబస్టాండ్ ఏర్పాటు, లకారం చెరువు సుందరీకరణ ఇలా ఖమ్మం అభివృద్ధిలో మంత్రి తుమ్మల కృషి ఉందన్నారు.

ఏజెన్సీ అభివృద్ధిపై దుమ్ము!

(5వ పేజీ తరువాయి)

నిలుపుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ధ్వంసమైన రోడ్లు

ఇసుక లారీల రాకపోకలతో చర్ల, భద్రాచలం, వెంకటాపురం రోడ్లు పూర్తిగా పాడైపోయాయి. భారీ గుంతలు పడి ఆటోలు, బైకులు ఇతర వాహనాలపై ప్రయాణాలు చెయ్యాలంటే ప్రజలు ఒణికిపోతున్నారు. గంట సమ యం పట్టే చర్ల, భద్రాచలం ప్రయాణానికి సుమారు 3 గంటలు పడుతోంది. వాహనాలతో వస్తున్న దుమ్ము రోడ్ల పక్కన ఉన్న దుకాణాల మీద పడి.. వస్తువులు, తినుబండారాలు పూర్తిగా చెడిపోతున్నాయి. దీంతో దుకాణ దారులు విలపిస్తున్నారు. అలాగే రోడ్ల మీద సంచరించే జంతువులను, పశువులు, కుక్కలను లారీలు ఢీకొని మృత్యువాత పడుతున్నాయి. కనీసం ప్రాణం మీదికి వస్తే 108 వాహనం కూడా వెళ్లలేని దుస్థితి ఉంది.

15కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

వేల సంఖ్యలో వచ్చిన ఇసుక లారీలతో చర్ల మండలం నిండిపోయింది. ఇతర వాహనం కనీసం తప్పుకోవడానికి వీలు లేకుండా పోయింది. శనివారం చర్ల మండలం సీకత్తిగూడెం నుంచి కుదునూరు వరకు రాకపోకలు నిలిచిపోయాయి. చర్ల సీఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి కలిసి ట్రాఫిక్ క్లియర్ చేసేందుకు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అయితే ఎదురు గుట్టల వద్ద ఉన్న యాకన్న గూడెం వంతెనకు కొద్ది రోజుల క్రితం పూర్తి స్థాయితో మరమ్మతులు చేయగా.. కొందరు వ్యక్తులు నెల రోజులుగా వంతెనపైకి అనుమతించకపోతుండటంతో.. ఆ లారీలు మొత్తం భద్రాచలం మీదుగా వెళ్తున్నాయి. దీంతో ట్రాఫిక్ జాం ఏర్పడుతోంది.

నేడు లాఫ్టర్ యోగా జాతీయ సదస్సు

ఖమ్మంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో.....



లాఫ్టర్ యోగా జాతీయ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఏబీసీ లాఫింగ్ క్లబ్, యోగా క్లబ్స్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఏవీ సత్యనారాయణ, తదితరులు

పంజాగుట్ట, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): లాఫ్టర్ యోగ సొసైటీ క్లబ్ ఆధ్వర్యంలో ఏబీసీ లాఫింగ్ క్లబ్, యోగా క్లబ్స్ తెలంగాణ సహకారంతో ఖమ్మంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో లాఫ్టర్ యోగాపై ఈనెల 12న జాతీయ సదస్సు జరుగనుంది. శనివారం సోమాజీగూడ ప్రెస్క్లబ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఏబీసీ లాఫింగ్ క్లబ్, యోగా క్లబ్స్ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఏవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, సలహాదారు శ్యామ్కుమార్, కోశాధికారి విజయ్కుమార్లతో కలిసి జాతీయ సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ్వుతో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. లాఫింగ్ యోగా వలన ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ అనుభవాలు వివరించారు. ఈసదస్సులో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీలు ఆర్.రఘురామరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఏబీసీ లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకుడు, అంతర్జాతీయ లాఫ్టర్ యోగా గురువు డాక్టర్ మదన్ కటారియా, పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో 67 లాఫింగ్ క్లబ్స్ ఉండగా, నగరంలో 27 లాఫింగ్, యోగా క్లబ్లు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ క్లబ్ అధ్యక్షుడు సుధీర్, లాఫింగ్ గురు రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో బాల, బాలికల ఖోఖో జట్ల ఎంపిక



ఎంపికైన అండర్-19 ఖోఖో క్రీడాకారుల బాలుర జట్టు



ఎంపికైన అండర్-19 ఖోఖో క్రీడాకారుల బాలికల జట్టు

కల్లూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని మినీ స్టేడియంలో శనివారం ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన అండర్-19 బాల, బాలికల క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచన క్రీడాకారులను రాష్ట్రస్థాయి ఖోఖో జట్లను ఎంపిక చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 130 మంది బాలికలు, 90 మంది బాలురు కలిపి మొత్తం 220 మంది క్రీడాకారులు ఈ ఎంపికలకు తరలివచ్చారు. అందులో అత్యంత ప్రతిభ కనబరిచిన 15 మంది బాలురను, మరో 15 మంది బాలికలను ఎంపిక చేయటం జరిగింది. ఇక్కడ ఎంపిక కాబడిన జట్లలోని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జరగనున్న అండర్-19 పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రీడల నిర్వహణ కార్యదర్శిలుగా బోడా బీమా, పి.వీరరాఘవయ్య, మూసా కలీంలు పాల్గొన్నారు. ఈ పోటీలను విజయవంతం చేయడానికి జాతీయ స్థాయి ఖోఖో న్యాయ నిర్ణేతలుగా ఎస్.రామారావు, పి.పవన్కుమార్, ఏ.కృష్ణ, ఎస్.ప్రసాద్, వ్యాయామ దర్శకులు సైదులు, సమ్మయ్య, కైసర్, పద్మావతి వ్యవహరించారు. కల్లూరు లయన్స్ క్లబ్ తరపున చలువాది నగేష్ వారి సహచర బృందం క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో కోచ్ తలపరెడ్డి గౌతమ్రెడ్డి, శ్రీనివాస్, గోపాల్రావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీసీ పక్షపాతి

భద్రాచలం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి బీసీ పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీయే ఉందని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పేర్కొన్నారు. భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు కోర్టులో వాదనలు వినిపించడానికి కూడా సహకరించడం లేదని, గవర్నరు వద్ద బిల్లులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలో కాంగ్రెస్ బిల్లు ప్రతిపాదించి అసెంబ్లీలో ఆమోదించిచితే బిల్లుకు సపోర్టు చేయకపోగా ప్రజల్లో గందర గోళం సృష్టించి కొంత మంది బీసీ నాయకులతో దొంగ ఉద్యమాలు చేపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ బీసీ నాయకులు రత్నం రమాకాంత్, బుడగం శ్రీనివాస్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొబోతుల రాజీవ్, గుండేపల్లి హనుమంతరావు, చింతాడి చిట్టిబాబు, మామిడి పుల్లారావు పాల్గొన్నారు.

వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి

ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబర్11(ఆంధ్రజ్యోతి): వయో వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఖమ్మంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్హాల్లో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఖమ్మంజిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్రెడ్డి పాల్గొన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామ న్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారిని పట్టించుకోని కేసుల్లో సత్వరపరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా తల్లిదండ్రులను పట్టించుకోని కుమారులకు సంబంధించి వారికి ఇచ్చిన ఆస్తిని వెనక్కి తీసుకునే అవకాశం కల్పించిందన్నారు. వృద్ధులు కోరుకునేది ఆప్యాయత మాత్రమేనన్నారు. సంఘం కార్యదర్శి ఎస్. జనార్ధన్రావు, కోశాధికారి కె.సత్యనారాయణరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ కె. కృష్ణయ్య, మహబూబాద్జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖమ్మం నగరంలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోండి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : ఖమ్మం నగరంలో శాంతిభద్రతల సమస్యలు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్దత్కు శనివారం మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మం నగరంలోని వీడీవోస్ కాలనీలో మిక్కిలినేని నరేంద్ర చెప్పిన విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖమ్మం నగరంలో శాంతిభద్రతల సామరస్య వాతావరణం కొనసాగించడం ప్రభుత్వ బాధ్యతని కుటుంబ తగాదాలు, వ్యక్తిగత వివాదాలు చట్టబద్ధమైన మార్గంలో పరస్పర సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సూచించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని సమస్యలుంటే పోలీసు అధికారులను సంప్రదించి శాంతియుతంగా పరిష్కరించుకోవాలని కోరారు. మిక్కిలినేని నరేంద్ర ఇచ్చిన ఫిర్యాదుపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

దాడికి యత్నించారంటూ నిరసన : ఐదుగురిపై కేసు నమోదు

తనపై దాడి చేసేందుకు కొందరు ప్రయత్నించారని ఓ కాంగ్రెస్ నాయకుడు ఖమ్మంలో నిరసనకు దిగాడు. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని ఓ కార్పొరేటర్ భర్త, కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేంద్ర కారులో వెళుతుండగా శేఖర్, అనుమయ్య, అబీ, సుజాత, రమణ అడ్డగించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. నగరంలోని ప్రముఖ వ్యాపారులు ఇద్దరు అన్నదమ్ములకు కొంత కాలంగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. దీంతో వారిలో ఒకరికి సహకరిస్తున్నాడని మిక్కిలినేని నరేందర్ను శనివారం ఐదుగురు తన కారును అడ్డగించి దాడి చేసేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తూ గట్టయ్య సెంటర్లోని సాయిబాబా ఆలయం వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం నరేంద్ర ఫిర్యాదు మేరకు శేఖర్తో పాటు మరో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నక్సల్స్ అడ్డాలో బీజాపూర్ కలెక్టర్ పర్యటన



బెల్నార్ గ్రామస్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంబిత్ మిశ్రా

చర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఇంద్రావతి నది అవతల ఉన్న బెల్నార్ అనే గ్రామంలో శనివారం బీజాపూర్ కలెక్టర్ సంబిత్ మిశ్రా పర్యటించారు. బెల్నార్ గ్రామం పూర్తిగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కాగా.. కొద్ది రోజుల క్రితం కేంద్ర బలగాలు గ్రామంలో పోలీస్ క్యాంపుని ఏర్పాటు చేశాయి. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితులు తెలుసుకునేందుకు గాను కలెక్టర్ శనివారం అక్కడికి వెళ్లి.. గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలోని పరిస్థితులు, ప్రజల జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, రోడ్లు, మౌలిక సదరుపాయాలను కల్పిస్తోందని కలెక్టర్ గ్రామస్థులకు తెలిపారు.

పురోహిత సంఘానికి రాజకీయ పార్టీ సంఘీభావం

భద్రాచలం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : హైందవ సంప్రదాయంకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న గ్రామ పంచాయతీ ఈవో చర్యలకు నిరసన తెలిపిన పురోహిత సంఘానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. మతపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకొని అనేక ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను మత పరమైన కార్యక్రమాలకు ఇబ్బందులు కల్పించిన పంచాయతీ కార్యదర్శిపై వెంటనే చర్యలు తీసుకొని పురోహితుల సంఘం సభ్యులు నిరసన తెలిపారు. ఈసందర్భంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు రామవజుల రవికుమార్, భక్తులు కోరుతున్నారు.

ఖమ్మం ఎఫ్‌ఆర్‌వో సస్పెన్షన్

అటవీశాఖ అక్రమ పర్మిట్లలో మూడో వికెట్

మధిర ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరెడ్డికి ఇన్‌చార్జ్ బాధ్యతలు

ఖమ్మం సంక్షేమ విభాగం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా అటవీశాఖకు మాయని మచ్చని తెచ్చిన అక్రమ పర్మిట్ల అవినీతిలో మూడో వికెట్ పడిపోయింది. గతంలో బీట్ ఆఫీసర్‌గా విధులు నిర్వర్తించిన శ్రీకాంత్, సెక్షన్ అఫీసర్ కవితపై సస్పెన్షన్ వేటు వేసిన అధికారులు.. శనివారం ఖమ్మం ఎఫ్‌ఆర్‌వో నాగేశ్వరరావును సస్పెండ్ చేశారు. ఖమ్మం ఇన్‌చార్జ్ ఎఫ్‌ఆర్‌వోగా మధిర ఎఫ్‌ఆర్‌వో శ్రీనివాసరెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

విచారణలో తగ్గని డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్‌సింగ్

అక్రమ పర్మిట్ల విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే అటవీశాఖ జిల్లా అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ స్పందించిన తీరు అటవీశాఖలో ఆదర్శంగా నిలిచింది. సొంతశాఖలో జరిగిన అవినీతిని కప్పి పుచ్చుకుండా క్షుణ్ణంగా విచారణ చేశారు. ఎప్పటికప్పుడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల అధికారులతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో సైబర్ క్రైమ్‌గా నమోదు జరగడానికి కీలకమైన ఆధారాలను అందించారు. అటవీశాఖ అధికారులకు ఖచ్చితమైన సమాచారం అందించారు. అదే సమయంలో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల అటవీశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. చెక్‌పోస్టుల వద్ద నిఘాను పెంచారు. ఒక వైపు విచారణ జరుగుతుండగానే.. మరోవైపు అక్రమ పర్మిట్లతో తరలుతున్న సంద్ర కర్ర రవాణా వాహనాలను పట్టుకున్నారు. అలాగే విచారణ రిపోర్టును నేరుగా అటవీశాఖ రాష్ట్ర స్థాయి అధికారులకు అందించారు. దీంతో అక్రమ పర్మిట్ల వ్యవహారంలో కఠినమైన చర్యలు తీసుకోవడానికి విచారణ రిపోర్టు కీలకంగా మారింది. ఫలితంగా బీట్ ఆఫీసర్ నుంచి ఎఫ్‌ఆర్‌వో వరకు సస్పెన్షన్ వేటు పడింది.

సుర్దేపల్లి పాఠశాల ఎస్‌ఏపై సస్పెన్షన్ వేటు

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబర్ 11(ఆంధ్రజ్యోతి) : నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యుటేషన్‌పై పని చేస్తున్న టి. లక్ష్మణ్‌రావును సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యాశాఖాధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. టి. లక్ష్మణ్‌రావు తన హెడ్‌క్వార్టర్ వదిలి కొణిజర్ల సమీపంలోని క్రాకర్స్ దుకాణానికి వెళ్లి, ఇతరులతో కలిసి వాగ్వాదం చేయడంతో పాటు అసభ్య పదజాలంతో దూషించి, సీసీ టీవీ కెమెరాలను ధ్వంసం చేసిన ఆరోపణలపై కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైనట్టు డీఈవో తెలిపారు. తెలంగాణ సివిల్ సర్వీస్ కండక్ట్ రూల్స్‌కు విరుద్ధంగా ప్రవర్తించినందుకు, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, శాఖ ప్రతిష్ఠను భంగపరిచిన విషయమై సస్పెన్షన్ చేస్తున్నట్లు డీఈవో ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఆహా.. ఏమి రుచి



ఖమ్మంలోని కళ్యాణి టిఫిన్ సెంటర్



టిఫిన్ సెంటర్ ఎదుట బారులు తీరిన కొనుగోలుదారులు

ఆదివారం ప్రత్యేకం

- అక్కడ టిఫిన్ తినాలంటే క్యూ కట్టాల్సిందే..
- ప్లేట్ ధర రూ.10
- రాజీలేని శుచి, రుచి
- ఖమ్మం వాసులకు 46ఏళ్లుగా నోరూరిస్తున్న కళ్యాణి టిఫిన్ సెంటర్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): గత నాలుగు దశాబ్దాల కాలంలో నిత్యావసర సరుకుల ధరలు వంద రెట్లు పెరిగాయి. ఇక అల్పాహారంలో వాడే పప్పులు, దినుసుల సంగతి చెప్పాల్సిన పనిలేదు. ఇంట్లో ముగ్గురు అల్పాహారం వంట చేయడం కంటే బజార్‌కు వెళ్లి కొని తెచ్చుకోవడం బెటర్ అనే పరిస్థితి ఇప్పుడు నెలకొని ఉంది. అయితే ఖమ్మం నగరంలోని కుమ్మరవారి వీధిలో మాత్రం కుటుంబ సభ్యుల్లో ఒకరి తర్వాత మరొకరు నిర్వహిస్తూ రుచి, శుచిలో ఎక్కడా రాజీ లేకుండా తక్కువ ధరకే అల్పాహారాన్ని అందిస్తున్నారు కళ్యాణి టిఫిన్ సెంటర్ నిర్వాహకులు.

● అల్పాహారానికి క్యూ కట్టాల్సిందే..

ఖమ్మం నగరంలోని 25వ డివిజన్‌లో కుమ్మరవారి వీధిలో 46ఏళ్ల క్రితం నాగిశెట్టి కస్తూరమ్మ కళ్యాణి టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించారు. సమీపంలోని చర్చి కాంపౌండ్ సెంటర్ నుంచి బ్రాహ్మణబజార్, మేదరబస్తీ, కుమ్మరవారి వీధి.. ఇలా సమీప ప్రాంతాల ప్రజలకు ఆ రోజుల్లోనే కస్తూరమ్మ టిఫిన్ సెంటర్ అంటే మంచి పేరు ఉండేది. రుచికరంతో పాటు నాణ్యమైన వంట నూనెలు, పప్పులు వాడుతూ ఇంటి అల్పాహారం వలే వడ్డించేవారు. ఆ రోజుల్లో ప్లేట్ రూ.2 నుంచి అమ్మకాలు జరిపారు. అయితే కస్తూరికి అనారోగ్య కారణాలతో టిఫిన్ సెంటర్ నిర్వహణ ఇబ్బందిగా మారడంతో.. కస్తూరి కుటుంబానికి చెందిన కళ్యాణి ప్రస్తుతం టిఫిన్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. పూర్వం నుంచి వచ్చిన రుచి, శుచిని పాటిస్తూ అల్పాహారాన్ని తయారు చేస్తున్నారు. ఇంటి వంటల రుచి ఉండడంతో స్థానికులు ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు క్యూ కట్టి మరీ టిఫిన్ తింటున్నారు. అలాగే సాయంత్రం సమయంలోనూ బజ్జీలు, స్నాక్స్ తయారు చేసి విక్రయాలు జరుపుతున్నారు.

● ఏ టిఫిన్ అయినా రూ.10 మాత్రమే

ఖమ్మం నగరంలో ఎక్కడా లేని విధంగా కళ్యాణి టిఫిన్ సెంటర్‌లో తక్కువ ధరలకే అల్పాహార అమ్మకాలు జరుగుతున్నాయి. అలాగని రుచిలో, నాణ్యతలో ఎక్కడా రాజీ పడడం లేదు. నాణ్యమైన నూనెలు, పప్పులు, దినుసులు వంటల్లో వాడుతున్నారు. 4 ఇడ్లీలు రూ.10, బొండ రూ.10, 2 దోసలు రూ.10, 2 పూరీలు రూ.10.. ఇలా ప్లేట్ అల్పాహారాన్ని రూ.10కే విక్రయిస్తున్నారు. స్వయం ఉపాధితో వంటలు చేస్తూ 46ఏళ్ల రుచిని, నాణ్యతను కాపాడుతున్నామని నిర్వాహకులు చెబుతున్నారు.



కార్యక్రమాన్ని ఉద్దేశించి లైవ్ స్ట్రీమింగ్ ద్వారా మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ

సాగు వృద్ధికి 'ధనధాన్య కృషి'

న్యూఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని

కొత్తగూడెం అర్బన్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : దేశంలో వెనుకబడిన జిల్లాలో వ్యవసాయానికి చేయూతను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజనను అమలు చేస్తోందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు అన్నారు. కేవీకే కో ఆర్డినేటర్ భరత్ నేతృత్వంలో శనివారం కృషి విజ్ఞాన కేంద్రంలో ధనధాన్య యోజన పథకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఏవో బాబురావు పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రధాని నరేంద్రమోదీ రూ. 42వేల కోట్ల విలువ గల ప్రధానమంత్రి ధనధాన్య కిసాన్ యోజన, ప్రధానమంత్రి పల్స్ మిషన్, ప్రధానమంత్రి నేషనల్ ఫామింగ్, పాల ఉత్పత్తి పెరుగుదల, చేపల ఉత్పత్తి పెరుగుదల తదితర స్కీంలను న్యూ ఢిల్లీలోని కుషాయ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ పథకాలపై దేశ వ్యాప్తంగా అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలు, కేవీకేల్లో కార్యక్రమాలు ఏర్పాటుచేసి రైతులు, అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ఆహారం, పాల, చేపల ఉత్పత్తి పెంపుదల సంబంధించి అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. హేమ శరత్‌చంద్ర, ఉద్యానవన శాస్త్రవేత్త బి. శివ, డీపీడీ(ఆత్మ) సరిత, ఏడీఏలు తాతా రావు(మణుగూరు), లాల్‌చంద్(ఇల్లెందు), రైతులు పాల్గొన్నారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో..

ఖమ్మంమార్కెట్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో శనివారం పీఎం కిసాన్ ధన- ధాన్య కృషి యోజన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లైవ్ టెలీకాస్ట్‌ను రైతులు, మార్కెట్ సిబ్బంది స్క్రీన్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, వైస్ ఛైర్మన్ తల్లాడ రమేష్, డీఎంవో అలీం, ఏఎస్ వీరాంజనేయులు, పలువురు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దడవాయిలు పాల్గొన్నారు.

పాపికొండలు పర్యాటకానికి గ్రీన్‌సిగ్నల్

- 3 నెలల తరువాత ప్రారంభమవుతున్న పర్యాటక సందడి
- గండిపోచమ్మ ఫెర్రీ పాయింట్ నుంచి పునః ప్రారంభం
- పోచారం వైపు నుంచి ఈ వారంలో షురూ..

భద్రాచలం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జాతీయస్థాయిలో పేరుగాంచిన పేరంటాలపల్లి -పాపికొండల పర్యాటక సందడి అధికారికంగా పునః ప్రారంభమైంది. ఇప్పటికే ఏపీలోని రాజమండ్రికి సమీపంలోని గండిపోచమ్మ ఫెర్రీ పాయింట్ నుంచి బోట్లు శనివారం నుంచి పునః ప్రారంభమయ్యాయి. కాగా.. తెలంగాణ నుంచి తరలివచ్చే పర్యాటకుల కోసం ఏపీలోని అల్లూరి జిల్లా వర రామచంద్రాపురం మండలం పోచారం నుంచి బోట్లు ఈ వారంలోనే పునః ప్రారంభం కానున్నట్లు బోటు యజమానులు పేర్కొంటున్నారు. గండిపోచమ్మ ఫెర్రీపాయింట్ నుంచి ప్రారంభించేందుకు ఏపీ ఉన్నతాధికారుల నుంచి అనుమతులు రావడంతో పేరంటాలపల్లి పాపికొండలకు బోటింగ్ ప్రారంభించారు. కాగా భద్రాచలం వైపు నుంచి పోచారంలో బోటు ఎక్కే పర్యాటకులు పెద్దలకు రూ.950, పిల్లలకు రూ.750 టికెట్ ధర నిర్ణయించారు.

మూడు నెలల తరువాత పునః ప్రారంభం

మూడు నెలల తరువాత పాపికొండలు పేరంటాలపల్లి విహార యాత్ర పునఃప్రారంభమైంది. వర్షాకాలంలో వరదల సమయంలో గోదావరిలో జూలై, ఆగస్టు సెప్టెంబరు నెలల్లో బోటింగ్‌లను నడిపేందుకు అనుమతులు నిలిపివేస్తారు. ఈ క్రమంలో ఈసారి జూలై 11 నుంచి బోటింగ్‌ను అధికారికంగా నిలిపివేశారు. ఈ ఏడాది వర్షాలు, వరదల తీవ్రత మూడు నెలలు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం ఉండటంతో బోట్ల పునః ప్రారంభానికి అనుమతుల్లో జాప్యం జరిగినట్లు బోటింగ్ యజమానులు పేర్కొంటున్నారు. వాస్తవానికి దసరా ముందు 15 రోజులు ఈ యాత్ర మొదలు కావాల్సి ఉండగా.. వర్షాలు, వరదల క్రమంలో పరిస్థితులు అనుకూలించకపోవడంతో అధికారిక అనుమతులు లభించలేదు. తెలంగాణ వైపు నుంచి వచ్చే పర్యాటకులు అధికంగా దసరా సమయంలో వస్తూ ఉండటం సర్వసాధారణం. తెలంగాణ వైపు నుంచి వచ్చే వారి కోసం 21 బోట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఈసారి దసరా సెలవులు ముగిసిన తరువాత దీపావళి సమీపిస్తున్న తరుణంలో బోటింగ్ పునః ప్రారంభం అవుతుండ డంతో.. పర్యాటకుల రద్దీ తక్కువగా ఉంటుందేమోనని బోటు యజమానులు ఆందోళన చెందుతున్నారు.



పాపికొండలకు వెళ్లే బోటు (ఫైల్)



రామాలయంలో సినీ దర్శకుడు దశరథ్, కుటుంబం

భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

స్వామి వారిని దర్శించుకున్న సినీ దర్శకుడు దశరథ్

భద్రాచలం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా శనివారం స్వర్ణ తులసార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ వేద ఆశీర్వచనాన్ని వైదిక సిబ్బంది నిర్వహించారు. ఇదిలా ఉండగా.. స్వామి వారిని సినీ దర్శకుడు దశరథ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వాహనంలో పైన టమాటా ట్రేలు.. కింద గోవులు ఉన్న దృశ్యం

పైన టమాటా ట్రేలు.. కింద గోవులు..

ఒడిసా నుంచి హైదరాబాద్‌కు తరలింపు

భద్రాచలం వద్ద వాహనాన్ని పట్టుకున్న పోలీసులు

ఒక గోవు మృతి, 29గోవులను గోశాలకు తరలింపు

భద్రాచలం, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): టమాల ట్రేల కింద గోవులను అక్రమంగా కబేళాకు తరలిస్తున్న ఓ వాహనాన్ని భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా పైన టమాట ట్రేలను పెట్టి గోవులను అక్రమంగా ఒడిసా నుంచి హైదరాబాద్‌లోని కబేళాకు తరలిస్తుండగా.. భద్రాచలం వద్ద పోలీసులు చేసిన వాహన తనిఖీల్లో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆ వాహనంలోని టమాటా ట్రేల కింద 30 గోవులున్నట్లు గుర్తించారు. వాటిలో ఒక ఆవు మృతి చెందగా.. మిగిలిన 29 ఆవులను పాల్వంచలోని గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. వాహనాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేశామని భద్రాచలం పోలీసులు తెలిపారు.



పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులు

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

కొణిజర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : పిచ్చికుక్క దాడిలో మూడు కుటుంబాలకు సంబంధించిన నలుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం లాలాపురం గ్రామ శివారు జమ్మికోయబంజరలో శుక్రవారం సాయంత్రం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. జమ్మికోయ బంజరకు చెందిన బాణోతు కృష్ణవేణి కూతురు ఉమ ఇంటి ముందు పనిచేసుకుంటుండగా ఆమెపై ఓ వీధికుక్క దాడిచేసింది. అది చూసిన తల్లి కృష్ణవేణి కూతురును కాపాడేందుకు ప్రయత్నించగా ఆకుక్క ఆమెపై కూడా దాడిచేసింది. దాంతో తల్లీకూతుళ్ల కేకలు వేయడంతో బంధువులైన బానోతు రాములు, బానోతు సీతమ్మ వచ్చి కుక్కను తరిమేందుకు ప్రయత్నించగా.. వారిని కూడా ఆ కుక్క కరిచింది. దాంతో ఆ నలుగురు గాయపడ్డారు. ఈ లోపు పలువురు స్థానికులు కర్రలతో ఆ కుక్కను తరమగా.. గాయాలైన నలుగురిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కుక్కలదాడిలో చుక్కల దుప్పికి గాయాలు

తరచూ ఘటనలు జరుగుతున్నా.. చర్యలు శూన్యం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : వీధికుక్కలు దాడిచేయడంతో గాయాలతో జనావాసాలలోకి చుక్కల దుప్పి చేరిన ఘటన శనివారం సత్తుపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేంసూర్ రోడ్‌లోని నీలాద్రి అర్బన్ పార్క్‌లో గల దుప్పిని వీధికుక్కలు తరమడంతో స్థానిక జలగం నగర్‌లోని జనావాసాలకు చేరింది. సంపత్ అనే ఇంటిలోకి తీవ్రగాయాలతో దుప్పి చేరడంతో.. వారు ఈ విషయమై అటవీ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరిన అధికారులు దుప్పిని నీలాద్రి అర్బన్‌కు తరలించారు. ప్రథమ చికిత్స చేయగా దుప్పి ఆరోగ్యంగానే ఉందని రేంజర్ వీ.స్నేహలత తెలిపారు.

తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నా..

సమీపంలోని సింగరేణి, అటవీ ప్రాంతంతో పాటు స్థానిక నీలాద్రి అర్బన్ పార్క్‌లో తరచూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడంతో పాటు దుప్పులు మృత్యువాతకు గురవుతున్నా.. అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఇటీవల దుప్పులు బయటకు రాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేసినప్పటికీ వీధికుక్కలు తరమడం కారణంగా సమీపంలోని జనావాసాలకు వస్తున్నాయి. చుట్టూ ఉన్న ప్రహరీతో పాటు ఫెన్సింగ్‌కు ఎత్తు పెంచడంతో పాటు వీధికుక్కల స్వైరవిహారాన్ని అరికడితేనే దుప్పులను కాపాడవచ్చునని పర్యాటకులు చెబుతున్నారు.

సాగర్ కాల్వలో మృతదేహం లభ్యం

కల్లూరు, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి) మండల పరిధిలోని ఎర్రబంజర గ్రామంలోని సాగర్ కాల్వలో శనివారం ఓ మృతదేహం లభ్యమైంది. ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎర్రబంజర గ్రామానికి చెందిన గుగులోతు సైదులు(70) శుక్రవారం సాయంత్రం కొత్తబోడిమెల్లె గ్రామంలో తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి సైకిల్‌పై వస్తున్నాడు. సైకిల్ అదుపు తప్పి సమీపంలో గల సాగర్ కాల్వలో ప్రమాదవశాత్తు జారి పడి మృతి చెందాడు. శనివారం సైదులు మృతదేహం తమ స్వగ్రామమైన ఎర్రబంజర గ్రామ సమీపంలో గల సాగర్ కాల్వలో కనిపించింది. దీంతో గ్రామస్థులు శవాన్ని బయటకు తీశారు. మృతుడి కుమారుడైన శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదుతో కల్లూరు ఎస్సై హరిత కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విశాఖ టు మహారాష్ట్ర వయా అశ్వారావుపేట



నిందితుల అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగరాజు



పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, కారు

- రాష్ట్ర సరిహద్దులో రూ.1.10కోట్ల విలువైన 2.22క్వింటాళ్ల గంజాయి పట్టివేత
- ఇద్దరి అరెస్ట్.. మరో నలుగురు పరారీ
- వివరాలు వెల్లడించిన అశ్వారావుపేట సీఐ

అశ్వారావుపేట రూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : గంజాయి రవాణా నిత్యకృత్యంలా మారింది. ఏపీలోని విశాఖ ప్రాంతంలో తక్కువ ధరకు కొనుగోలు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మీదుగా మహారాష్ట్రతో పాటు ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఏపీకి సరిహద్దున ఉన్న అశ్వారావుపేట మీదుగా గంజాయి రవాణా అడ్డూ అదుపులేకుండా సాగుతోంది. తాజాగా అశ్వారావుపేట పోలీసులు శనివారం భారీగా గంజాయిని పట్టుకున్నారు. విశాఖ పట్నం నుంచి మహారాష్ట్రకు కారులో తరలిస్తున్న గంజాయిని పట్టుకుని ఇద్దరిని అరెస్ట్ చేశారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నాగరాజు వివరాలు వెల్లడించారు. అశ్వారావుపేటలో శనివారం ఉదయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై రామ్మూర్తి, కొత్తగూడెం టాస్క్‌ఫోర్స్ సిబ్బంది జంగారెడ్డిగూడెం రోడ్‌లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇదే సమయంలో ఓ కారును ఆపి తనిఖీ చేయగా.. గంజాయి రవాణా విషయం బయటపడింది. హైదరాబాద్‌కు చెందిన ఉంగరాల సరిన్‌కుమార్, బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్ అనే వ్యక్తులు విశాఖపట్నానికి చెందిన పంగి శ్రీను అనే వ్యక్తి వద్ద రాజమండ్రిలో 111 ప్యాకెట్లలో 2.22 క్వింటాల గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రకు చెందిన ఇంతియాజ్ అనే వ్యక్తికి అధిక ధరకు విక్రయించేందుకు కారులో తీసుకెళుతున్నారు. ఆ వాహనానికి సరిన్ కుమార్ స్నేహితులైన హైదరాబాద్‌కు చెందిన ఎండీ ఫిరోజ్, చిందిన సంతోష్ అనే వ్యక్తులు పైలెట్‌గా ఉన్నారు. అయితే పట్టుబడిన గంజాయి విలువ రూ.1.10 కోట్లు ఉంటుందని, ఈఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేయగా.. సరిన్ కుమార్, బాబర్‌ఖాన్‌ను అరెస్ట్ చేశామని మిగిలిన నలుగురు పంగి శ్రీను, ఫిరోజ్, సంతోశ్, ఇంతియాజ్ పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. నిందితుల నుంచి కారు, రెండు సెల్‌ఫోన్లు, రూ.4వేల నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పరారైన వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సై యయాతిరాజు, సిబ్బంది ఉన్నారు.

పోలీసుల వరుస దాడులు

ఇసుక లారీలను సీజ్ చేస్తున్న ఖాకీలు

వణుకుతున్న అక్రమార్కులు



పెనుబల్లిలో ఇసుక లారీలను పట్టుకున్న పోలీసులు

పెనుబల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా ప్రాంతం నుంచి తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాలకు అక్రమార్కులు రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇటీవల పోలీసులు వరుస దాడులు చేస్తూ అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీలను సీజ్ చేస్తుండడంతో హడలెత్తుతున్నారు. ఆంధ్రా ప్రాంత సరిహద్దులో ఉన్న పెనుబల్లి, వేంసూరు, కల్లూరు మండలాలకు ఆంధ్రా ఇసుకను రాత్రి వేళల్లో సరిహద్దులు దాటించి తరలిస్తున్న లారీలను సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తి లింగయ్య ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకుంటున్నారు. ఈ తరహాలో శుక్రవారం పెనుబల్లి మండల సరిహద్దులోని ముత్తగూడెం చెక్‌పోస్టు వద్ద రెండు ఇసుక లారీలను వీఎంబంజర్ ఎస్సై కె.వెంకటేష్ సీజ్ చేశారు. గత నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న ఇసుక తరలిస్తున్న ఒక లారీ, టిప్పర్‌ను ఎస్సై వెంకటేష్ పట్టుకున్నారు. దీంతోపాటు వేంసూరు మండలానికి ఆంధ్రా ప్రాంతం నుంచి తరలిస్తున్న ఇసుక లారీలను ఎస్సై కవిత పట్టుకున్నారు. ఈ తరహాలో పోలీసులు వరుస దాడులు చేసి లారీలను పోలీస్‌స్టేషన్‌లకు తరలించి సీజ్ చేస్తుండటంతో వారాలతరబడి స్టేషన్లలోనే లారీలు ఉండాల్సి రావడంతో పాటు లారీ యజమానులు, డ్రైవర్లు, మధ్యవర్తులపై కూడా కేసులు నమోదు చేస్తుండటంతో అక్రమార్కులు హడలిపోతున్నారు. పట్టుకున్న లారీలను విడిపించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నప్పటికీ.. ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ సహకరించకపోవడంతో చేసేదేమీ లేక మిన్నకుండిపోతున్నారు.

మణుగూరులో ఇసుక కాంట్రాక్టర్ పై కేసు నమోదు

మణుగూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి) : మణుగూరు పోలీసు స్టేషన్‌లో సీఐ పాటి నాగబాబు ఎదుట ఇసుక ర్యాంపు నిర్వాహకుడు ఓ రైతుపై చేసిన దాడి విషయమై స్థానిక మణుగూరు స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. కాగా.. కమలాపురం గ్రామానికి చెందిన ఎం. నాగేశ్వరరావును ఇసుక ర్యాంపు నిర్వాహకుడు గంటా రమేష్ స్టేషన్‌లో సీఐ మద్దతుతో బెదిరింపులకు పాల్పడడంతో పాటు ప్రత్యక్షంగా ఆయనే రైతుపై దాడికి దిగి గాయపరచడంపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సీరియస్‌గా స్పందించారు. ఈ విషయమై స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అంతే కాకుండా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్‌ను కలుసుకొని మణుగూరులో జరిగిన ఈ సంఘటన వివరాలను ఎస్పీకి వివరించినట్లు రేగా తెలిపారు. ఈ నేపథ్యంలో మణుగూరు డీఎస్పీ వంగా రవీంద్రరెడ్డి బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇసుక ర్యాంపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు.



ఘనంగా పుష్పయాగం



ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): నగరంలోని కమాన్‌బజార్ శ్రీస్తంభాద్రి వెంకటేశ్వర స్వామి 61వ వార్షిక కల్యాణోత్సవంలో భాగంగా శనివారం స్వామి వారికి పుష్పయాగం నిర్వహించారు.ఉదయం దోపుఉత్సవం, తిరుమంగైయాళ్వారు చరిత్రపఠనము,ప్రాతరారాధన, మధ్యాహ్నం చక్రవరి రాజభోగం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్ల ఈవో వేణుగోపాలాచార్యులు తెలిపారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ఖమ్మంఅర్బన్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): సీసీఐ పత్తికొనుగోలుకేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లాకమిటీ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి ఆవుల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోలేటి నాగేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరవు చొరవచూపి ఇకనైనా సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మోదీప్రభుత్వం విదేశీ పత్తి దిగుమతిపై సుంకం ఎత్తేసిన నేపథ్యంలో విదేశీ పత్తి మోజులో స్వదేశీ రైతులపత్తిని జిన్నింగ్ మిల్లులు కొనుగోలు చేయటంలో నిర్లక్ష్యం చూపుతున్నాయన్నారు. నిబంధనల సాకుతో పత్తి కొనుగోలు చేయలేమనిజిన్నింగ్ మిల్లులు జాప్యం చేస్తున్నాయన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

సీపీఎం డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్



మాట్లాడుతున్న బండి రమేష్

ఖమ్మంరూరల్,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఎం పాలేరు డివిజన్ ఇన్‌చార్జ్ బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్య భవన్‌లో శనివారం జరిగిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అర్హులను పక్కకు పెట్టి కేవలం కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలకే ఇళ్లు కేటాయించారని ఆయన ఆరోపించారు. సంక్షేమ పథకాల విషయంలో ప్రభుత్వం పార్టీలను పక్కకు పెట్టి అర్హులైన వారిని గుర్తించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, జిల్లానాయకులు నంద్రా ప్రసాద్, పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, పి.సంగయ్య, ఉపేందర్, నరేష్, జక్కంపూడి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు రాష్ట్రస్థాయి టీటీ పోటీలు



కార్టర్స్‌కు చేరిన ఖమ్మం జిల్లా క్రీడాకారిణి హార్విక

ఖమ్మంస్పోర్ట్స్,అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సర్దార్‌పటేల్ స్టేడియంలోని టీటీ ఇండోర్ హాలులో రెండు రోజులుగా జరుగుతున్న బాలసాని సన్యాసయ్య మెమోరియల్ రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీలు తుదిదశకు చేరుకున్నాయి. పోటీలు రెండోరోజు క్రీడాకారులు నువ్వా నేనా అన్నట్లు హోరాహోరీగా తలపడ్డారు. పోటీల ఆద్యంతం క్రీడాకారులు చక్కని ప్రతిభతో ఆకట్టుకున్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు లీగ్ దశలో ప్రతిభ చూపి నాకౌట్ దవకు చేరుకోవడం విశేషం. ఆదివారం సెమీ ఫైనల్స్, ఫైనల్స్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు.

త్రీటౌన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాసరావు



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మంఅర్బన్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): ఖమ్మం త్రీటౌన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యర్రా శ్రీనివాసరావు మునిసిపల్ అధికారులను డిమాండ్ చేశారు. సారంగి పాపారావు అధ్యక్షతన శనివారం జరిగిన త్రీటౌన్ సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పొట్టి శ్రీరాములురోడ్ ఇరుకుగా ఉండటంతో విపరీత ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. మధ్యగేటు నుంచి రైల్వే గేట్ ఎప్పుడూ వేసే ఉంటుందన్నారు. గేటు కిందనుంచి అండర్ పాస్ ఏర్పాటుచేస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. సమావేశంలో నాయకులు షేక్ ఇమాం, రంగు హనుమంతాచారి, మద్ది శ్రీను, బెజవాడ చంద్రశేఖర్,ఉడుగుల రవీందర్, చామంతి రాము, రంగు పుష్పావతి, భూక్యా సుభద్ర ఊడుగుల పద్మ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై తనిఖీలు



జరిమానా విధిస్తున్న కార్పొరేషన్ శానిటరీ అధికారులు

ఖమ్మంఅర్బన్,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి):నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పలు దుకాణాలపై మునిసిపల్ శానిటేషన్ అధికారులు శనివారం తనిఖీలు జరిపారు. వస్త్రదుకాణాలు, మెస్‌లు, బిర్యానీ పాయింట్‌లు, చికెన్, మటన్ దుకాణాల్లో నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తుండగా శానిటరీ అధికారులు దాడులు చేశారు. ఈసందర్భంగా 5 కిలోల ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకోవటంతోపాటు రూ. 45వేల జరిమానా విధించారు. దాడుల్లో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మల్లయ్య , సూపర్ వైజర్ సాంబయ్య, తదితర జవాన్లు పాల్గొన్నారు.

రేపు ఎస్‌జీఎఫ్ అండర్- 17, 19 వాలీబాల్ ఎంపికలు

ఖమ్మంస్పోర్ట్స్‌అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని సర్ధార్‌పటేల్ స్టేడియంలో ఈనెల13న అండర్-14, 17 బాల, బాలికల వాలీబాల్ జట్ల ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎజీఎఫ్ జిల్లా బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ 10వ తరగతి మార్కుల మెమో, ఆధార్,స్టడీ,ఫోటోతో సోమవారం ఉదయం 9 గంటల కల్లా స్టేడియానికి చేరుకోవాలని సూచించారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- వ్యవసాయ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- 42వ డివిజన్‌లో సీసీరోడ్లు, డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన



మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం 42వడివిజన్‌లో పర్యటించారు. రూ.92లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్లు, సీసీసైడ్‌డ్రెయిన్లు, వాటర్ సప్లయి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి సీసీరోడ్లు పెద్దఎత్తున నిర్మిస్తున్నామని వివరించారు. 6వడివిజన్ పరిధిలో పూర్తిస్థాయిలో రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని,బెస్ట్‌అవెలేబుల్ స్కూల్‌విద్యార్థులు, ఫీజురీయింబర్స్‌మెంట్ సమస్యలను మంత్రివర్గ క్యాబినెట్‌లో చర్చించామని వివరించారు. గత ప్రభుత్వం చేసిన బకాయిల వలన ఈప్రభుత్వం పెద్ద మొత్తంలో అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి నిధులు విడుదల చేస్తారనిఅన్నారు. నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తిచేయాలని తెలిపారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకారం అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల వెడల్పుతో నగరం సుందరంగాను, ప్రజలకు సౌకర్యవంతంగాను ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, స్థానిక కార్పొరేటర్ పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్నట్టు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బయ్య తెలిపారు. శనివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రిటైర్డు ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోవడంతో పెన్షనర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించాలని వారు కోరారు.ఈ సమావేశంలో తాళ్లూరి వేణు, డీకే శర్మ, సాంబశివరావు, పూర్ణ చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హిందుత్వమే దేశఆత్మ

సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు11 (ఆంధ్రజ్యోతి):హిందుత్వమే భారత్ ఆత్మ అని, ధర్మరక్షణే మనకర్తవ్య మార్గమని సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్రకన్వీనర్ అప్పాల ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో తాంత్ర రాంప్రసాద్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ 12వ వితరణను ముఖ్యఅతిథిగా అప్పాల ప్రసాద్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, అఖిలభారత అయ్యప్పదీక్షా ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు రాజ్‌దేశ్‌పాండే, తోపాటు నగరంలోని పలువురు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంప్రసాద్‌గురుస్వామి

రైతు సంక్షేమానికి పెద్దపీట

- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నాగ అమృతను అభినందిస్తున్న మంత్రి

తిరుమలాయపాలెం,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి):రైతుసంక్షేమాకి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పలుగ్రామాల్లో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రసంగించారు. పాతర్లపాడు నుంచి లకావత్ తండావరు బీటీరోడ్డు, జోగులాడులో బీటీరోడ్డు, సీసీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. జల్లేపల్లిలో సీసీరోడ్లు, హైదరసాయిపేటలో సీసీరోడ్లకు శంకుస్థాపన చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వలో అన్నివర్గాల వారిని నిర్లక్ష్యం చేసిందన్నారు. రాబోయే మూడేళ్లలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌అండ్‌బీఎస్‌ఈ యాకుబ్, ఆర్డీవో నరసింహారావు, పీఆర్ ఈఈ మహేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్‌రెడ్డి, బొర్రా రాజశేఖర్, ఆత్మకమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్, జడల నగేష్, జడల రమేష్, సుధకర్‌రెడ్డి, ఎంపీడీవో సిలార్‌సాహెబ్, ఏవో సీతారాంరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

గ్రూపు-2 ర్యాంకర్‌కు పొంగులేటి అభినందన

నేలకొండపల్లి: గ్రూపు-2లో ర్యాంకు సాధించి ఎక్సైజ్ ఎస్ఐఉద్యోగం సాధించిన నేలకొండపల్లికి చెందిన దగ్గుల నాగ అమృతను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. శనివారం మండల పర్యటనకు వచ్చిన పొంగులేటి ముజ్జుగూడెంలో జరిగిన అభివృద్ధి పనుల్లో పాల్గొన్న అనంతరం నేలకొండపల్లిలోని అమృత ఇంటికి వెళ్లి అభినందించారు. కార్యక్రమంలో తండ్రి రామాంజనేయరెడ్డి, రాయపూడి నవీన్, గూడవల్లి రాంబ్రహ్మం పాల్గొన్నారు.

కళావతి చిత్రపటానికి పొంగులేటి నివాళి

కూసుమంచి: జిల్లా కాంగ్రెస్ నాయకుడు మునిగేపల్లి గ్రామానికి చెందిన రామ శ్రీనును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. శ్రీను తల్లి కళావతి(70) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీనును ఓదార్చారు. మంత్రి వెంట టీపీసీసీ కార్యదర్శి స్వర్ణకుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, భీంరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలకృష్ణారెడ్డి, యడవల్లి రాంరెడ్డి, రామ వీరభద్రం పాల్గొన్నారు.



కళావతి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న పొంగులేటి

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు

మేయర్ పునుకొల్లు నీరజ



చెక్కులు అందజేస్తున్న మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మంసంక్షేమ విభాగం, అక్టోబరు 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అభివృద్ధిలో ఖమ్మం నగరం రాష్ట్రంలోనే ముందు వరసలో ఉందని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. శనివారం నగరంలోని 51, 58వ డివిజన్లలో మేయర్ లబ్ధిదారుల నివాసాలకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి, కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా నగరం అభివృద్ధి జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రశాంతమైన నగరంగా మారిదందన్నారు. ఈ కార్యక్రమలో నాయకులు శెట్టి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి రైతు మృతి

తిరుమలాయపాలెం, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): బావిలో పడి రైతు మృతిచెందిన సంఘటన మండలంలో శనివారం జరిగింది. మండలంలోని పడమటితండాకు చెందిన బానోత్ చంద్రు(55) వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడు. శనివారం పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారి బావిలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. బాధితుడికి 30కుంటల భూమి మాత్రమే ఉంది. దీనిలో వరి, మిర్చి సాగు చేస్తున్నాడు. మృతుడి బంధువులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంజేపీ విద్యార్థి

బోనకల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో శనివారం జిల్లా పాఠశాల క్రీడా కమిటీ(ఎస్‌జీఎఫ్‌కె) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 విభాగం బాలబాలికల జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి ఏ. అక్షయ్ కుమార్ ఎంపికయ్యాడు. దింతో ఆర్‌సీవో రాంబాబు, ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి, పీఈటీ బ్రహ్మచారి, పాఠశాల సిబ్బంది విద్యార్థికి అభినందనలు తెలిపారు.



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి

న్యాయవాదులు సరైన సలహాలు ఇవ్వాలి

- హైకోర్టు విశ్రాంత న్యాయాధికారి శివశంకరరావు
- ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్‌పై సెమినార్



మాట్లాడుతున్న శివశంకరరావు

ఖమ్మంలీగల్, అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు క్లయింట్లకు సరైన సలహాలు ఇవ్వాలని హైకోర్టు విశ్రాంత న్యాయాధికారి బి.శివశంకరరావు పేర్కొన్నారు. ఐలుజిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని ఓఫంక్షన్‌హాల్లో ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ మరియు మార్కింగ్ ఆఫ్ డాక్యుమెంట్స్అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి హైకోర్టు విశ్రాంత న్యాయాధికారి బి.శివశంకరరావు ముఖ్యఅతిథిగా(గెస్ట్‌లెక్చరర్) హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు చట్టపరమైన సూత్రాలను లోతుగా అధ్యయనంచేసి, ప్రాపర్టీ బదిలీల్లో జరిగే పొరపాట్లను నివారించేలా ఆస్తి బదలాయింపు చట్టంపై సమగ్రంగా కేసులను వివరించారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ న్యాయవాదులు ప్రతీ కేసు వాదనలో నైతికత, నిజాయితీ ప్రాధాన్యం ఉండాలని సూచించారు. ఖమ్మం రెండోఅదనపు జిల్లా న్యాయాధికారి వెంపటి అపర్ణ మాట్లాడుతూ సరైన డాక్యుమెంట్లను సాక్ష్యాలుగా సమర్పించటం ద్వారా కేసు ఫలితంపై కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తరచూ ఇలాంటి సెమినార్లు నిర్వహించటం వల్ల న్యాయవాదుల్లో వృత్తిలో నైపుణ్యం పెరగడానికి దోహదపడుతాయన్నారు. బార్‌కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు యువ న్యాయవాదులకు చట్ట పరిజ్ఞానాన్ని పెంచుతాయనీ, న్యాయవాదులు వృత్తిపట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఐలుబాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నవీన్ చైతన్య అధ్యక్షత వహించారు. సెమినార్‌లో సత్తుపల్లి బార్ అధ్యక్షుడు మల్లెపూల వెంకటేశ్వరరావు, మధిర బార్‌అధ్యక్షుడు బోడెడ్ల పుల్లారావు, ఐలుబాధ్యులు మందడపు శ్రీనివాసరావు,ఏడునూతల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్,గద్దల దిలీప్, మీసాల వెంకటేశ్వర్లు, బ్రహ్మం,పాగోలుకిషోర్ సీనియర్,జూనియర్,న్యాయవాదులు పాల్గొన్నారు.

వైరాలో పడకేసిన పారిశుధ్యం

- మరమ్మతుల పేరుతో మునిసిపాలిటీ నిధులకు గండి
- ఇబ్బందుల్లో స్థానికులు



మధిర రోడ్డులో శ్రీనివాస థియేటర్ ఎదుట నిల్వ ఉన్న మురుగునీరు

వైరా, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలో వివిధ పనుల నిమిత్తం లక్షలాదిరూపాయల నిధులను అడ్డగోలుగా ఖర్చుచేస్తున్నప్పటికీ పారిశుధ్యం మాత్రం పడకేసింది. తమకు లాభసాటిగా ఉండే అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేస్తున్న మునిసిపాలిటీ అధికారులు పడకేసిన పారిశుధ్యంపై ఏ మాత్రం దృష్టిసారించడం లేదు. వైరాలోని కీలకమైన ప్రధాన రహదారుల పక్కన పారిశుధ్యం అధ్వానంగా ఉన్నప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. అతి ముఖ్యమైన మధిర రోడ్డులో శ్రీనివాస థియేటర్ ముందు వర్షాకాలం నుంచి ఇప్పటివరకు నిల్చిపోయి ఉన్న మురుగునీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదు. ఈ మురుగునీరు మొత్తం పాకురుపట్టి దోమలతో అధ్వానంగా ఉంది. ఇక్కడే ఆటోస్టాండ్ కూడా ఉంది. ఈ మురుగునీటికి ఎదురుగానే ఉన్న భవనంలో ఒక బ్యాంకుతోపాటు తహసీల్దార్ కూడా ఉంటున్నారు. ఈ మురుగునీటి పక్కన ఎంతో రద్దీగా ఉండే హోటళ్లను నిర్వహిస్తున్నారు. స్థానికులతోపాటు ప్రతి నిత్యం 20నుంచి 30వేలమంది ఇతర ప్రాంతాల ప్రజలు ఈ మురుగునీటి పక్కనుంచే రాకపోకలు కొనసాగిస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నెలలో కనీసం ఒకట్రెండుసార్లు మురుగునీరు నిల్వ ఉన్న పక్కనుంచే మధిరకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. జగ్గయ్యపేట, మధిర తదితర ప్రాంతాలకు వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఇకపోతే జాతీయ ప్రధాన రహదారిలో ఖమ్మం వెళ్లే వైపు శాంతినగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీలు మొత్తం మురుగునీటితో నిండిపోయి ఉన్నాయి. వీటిల్లో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇదే జాతీయ ప్రధాన రహదారిలో తల్లాడ వైపు వెళ్లే దారిలో ఒక అపార్టుమెంట్ ముందు మురుగునీరు చేరి రోడ్డుపైన ప్రవహిస్తోంది. ఇప్పుడు డ్రెయినేజీ నిర్మాణం చేపట్టినప్పటికీ అది పూర్తయ్యేవరకు మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా రోడ్డుపైకి నీటిని వదిలివేయడంతో వేలాదిమంది ప్రజలు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక వైరాలోని సత్రంబజార్, సుందరయ్యనగర్, లీలాసుందరయ్యనగర్, బోడేపూడి కాలనీతోపాటు అనేక వార్డుల్లో పారిశుధ్యం అత్యంత దయనీయంగా ఉంది.

సుబాబుల్ మొక్కలకు పెరిగిన డిమాండ్

కారేపల్లి, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలువురు రైతులు పంటల మార్పిడి విధానంపై దృష్టిపెడుతున్నారు. పత్తి, మిర్చి వంటి పంటలు సాగుచేస్తూ అ నుకున్నంత దిగుబడులు సాధిస్తున్నా అందుకు తగ్గ గిట్టుబాటు ధర సాధించలేకపోతున్నారు. దీంతో పంట మార్పు సాగుపై దృష్టిపెడుతూ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను ఎంచుకుని ముందుకు సాగుతున్నారు. సుబాబులు, పామాయిల్, జామాయిలు వంటి పంటల సాగు చేపడుతున్నారు. గతంలో సుబాబులుకు ధర సరిగా లేకపోవడంతో చాల మంది రైతులు పంటను వదిలి వేశారు. అయితే రైతులు సుబాబులు సాగుచేస్తుండడంతో ఐటీసీ కంపెనీవారు మొక్క 50పైసలకు విక్రయించేవారు. సాగు డిమాండ్ పెరుగుతుండడంతో మొక్క రేటు కూడా భారీగా పెంచుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక మొక్క రూ. 2కు అమ్ముతున్నారు. దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మొక్క ధర తగ్గించాలని కోరుతున్నారు. గతంలో భద్రాచలం నుంచి ఐటీసీ కంపెనీ వారు రైతులకు పంపిణీ చేసేవారు కానీ ఇప్పుడు మండలంలోనే నర్సరీలలోనే మొక్కలను పెంచి విక్రయిస్తున్నారు.



ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



ముదిగొండ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని శనివారం ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం కస్తూర్బాగాంధీ విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషలాఫీసర్ ఇందిరా మాట్లాడుతూ.. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించిందని పేర్కొన్నారు. అనంతరం స్పెషలాఫీసర్‌ను గ్రామస్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు. కె.శ్రీనివాస్, రవిచంద్ర, కార్తీకాచార్యులు, డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

త్వరలోనే ఆలయ కమిటీ ఏర్పాటు

» ఎమ్మెల్యే రాందాస్ నాయక్



ఎమ్మెల్యేను పూర్ణకుంభంతో స్వాగతిస్తున్న దృశ్యం

ఏన్కూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): త్వరలోనే నాచారం శ్రీ వెంకటేశ్వరస్వామి నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్రకుమార్, మార్కెట్ కమిటీచైర్మన్ గుగులోత్ లచ్చిరాంనాయక్, జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, ఏబ్లాక్ అధ్యక్షులు వేముల కృష్ణప్రసాద్, మాజీ ఎంపీటీసీ మేడ ధర్మారావు నాయకుల వక్కంతుల నాగార్జున, పూర్ణకంటి మైసారావు, దళపతి భువనేశ్వరరాజు, వాసిరెడ్డి నాగేశ్వరరావు కొప్పుల ప్రభావతిరెడ్డి, కట్టా సత్యనారాయణ, సత్యనారాయణ, నల్లమల శివకుమార్, మాలోత్ నరసింహారావు పాల్గొన్నారు.

పీఎండీడీకేవై సంక్షేమ కార్యక్రమం ప్రారంభం



మాట్లాడుతున్న డీఏవో పుల్లయ్య

వైరా, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వైరాలోని కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషియోజన(పీఎండీడీకేవై) ప్రత్యక్ష ప్రసార దృశ్య వీక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ వివిధ రంగాల్లో 1100సంక్షేమ పథకాలను ప్రారంభించారు. ప్రత్యక్ష ప్రసార వీక్షణ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ధనసరి పుల్లయ్య, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి.సుచరితాదేవి ప్రసంగిస్తూ ఈ కార్యక్రమ ఉద్దేశాలు, లక్ష్యాలను వివరించారు. వైరా, మధిర ఏడీఏలు తుమ్మలపల్లి కరుణశ్రీ, విజయ్‌చంద్ర, శాస్త్రవేత్తలు డాక్టర్ టి.పావని, డాక్టర్ వాసిరెడ్డి చైతన్య, ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

వైరాలో పడకేసిన పారిశుధ్యం

» మరమ్మతుల పేరుతో మునిసిపాలిటీ నిధులకు గండి

» ఇబ్బందుల్లో స్థానికులు

» అధికారులకు కానరాని అపరిశుభ్రత

వైరా, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలో వివిధ పనుల నిమిత్తం లక్షలాదిరూపాయల నిధులను అడ్డగోలుగా ఖర్చుచేస్తున్నప్పటికీ పారిశుధ్యం మాత్రం పడకేసింది. తమకు లాభసాటిగా ఉండే అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేస్తున్న మునిసిపాలిటీ అధికారులు పడకేసిన పారిశుధ్యంపై ఏ మాత్రం దృష్టిసారించడం లేదు. వైరాలోని కీలకమైన ప్రధాన రహదారుల పక్కన పారిశుధ్యం అధ్వానంగా ఉన్నప్పటికీ కనీస చర్యలు తీసుకోవడం లేదు. అతి ముఖ్యమైన మధిర రోడ్డులో శ్రీనివాస థియేటర్ ముందు వర్షాకాలం నుంచి ఇప్పటి వరకు నిల్చిపోయి ఉన్న మురుగునీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదు. ఈ మురుగునీరు మొత్తం పాకురుపట్టి దోమలతో అధ్వానంగా ఉంది. ఇక్కడే ఆటోస్టాండ్ కూడా ఉంది. ఈ మురుగునీటికి ఎదురుగానే ఉన్న భవనంలో ఒక బ్యాంకుతో పాటు తహసీల్దార్ కూడా ఉంటున్నారు. ఈ మురుగునీటి పక్కన ఎంతో రద్దీగా ఉండే హోటళ్లను నిర్వహిస్తున్నారు. స్థానికులతోపాటు ప్రతి నిత్యం 20నుంచి 30వేలమంది ఇతర ప్రాంతాల ప్రజలు ఈ మురుగునీటి పక్కనుంచే రాకపోకలు కొనసాగిస్తున్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నెలలో కనీసం ఒకట్రెండుసార్లు మురుగునీరు నిల్వ ఉన్న పక్కనుంచే మధిరకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. జగ్గయ్యపేట, మధిర తదితర ప్రాంతాలకు వేలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఇకపోతే జాతీయ ప్రధాన రహదారిలో ఖమ్మం వెళ్లే వైపు శాంతినగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీలు మొత్తం మురుగునీటితో నిండిపోయి ఉన్నాయి. వీటిల్లో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇదే జాతీయ ప్రధాన రహదారిలో తల్లాడ వైపు వెళ్లే దారిలో ఒక అపార్టుమెంట్ ముందు మురుగునీరు చేరి రోడ్డుపైన ప్రవహిస్తోంది. ఇప్పుడు డ్రెయినేజీ నిర్మాణం చేపట్టినప్పటికీ అది పూర్తయ్యేవరకు మురుగునీటి సమస్యను పరిష్కరించకుండా రోడ్డుపైకి నీటిని వదిలివేయడంతో వేలాదిమంది ప్రజలు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల ప్రధాన రహదారి పక్కన అవసరం లేకపోయినా రాళ్లతో కూడిన గ్రావెల్‌ను కంటితుడుపుగా పోశారు. ఇక వైరాలోని సత్రంబజార్, సుందరయ్యనగర్, లీలాసుందరయ్యనగర్, బోడేపూడి కాలనీతోపాటు అనేక వార్డుల్లో పారిశుధ్యం అత్యంత దయనీయంగా ఉంది. ఇప్పటికైనా మునిసిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఉన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఇక్కడి పరిస్థితులపై ప్రత్యేక దృష్టిసారించి పారిశుధ్యం మెరుగు కోసం చర్యలకు ఆదేశించాలని కోరుతున్నారు.



మధిర రోడ్డులో శ్రీనివాస థియేటర్ ఎదుట నిల్వ ఉన్న మురుగునీరు

డీసీసీ అధ్యక్ష పదవికి నూతి దరఖాస్తు

వైరా, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): వైరాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అయిన నూతి సత్యనారాయణ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి దరఖాస్తు చేశారు. శనివారం ఖమ్మంలో ఏఐసీసీ పరిశీలకుడు మహేందర్‌ను నూతి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌కు సత్యనారాయణ తన దరఖాస్తును అందజేశారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చావా రామకృష్ణ, అనుమోలు కృష్ణారావు, సూరంశెట్టి కిషోర్ పాల్గొన్నారు.

మెడికల్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న టీచర్లు

మధిర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మధిరలోని నారాయణ బెస్ట్ ఫౌండేషన్ స్కూల్‌లో పదవ తరగతి వరకు చదివి మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ బొనిగిరి నారాయణరావుతోపాటు ఉపాధ్యాయులు సన్మానించారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సీటు సాధించిన విద్యార్థిని గుర్రాల శ్రీలేఖరెడ్డిని శాలువతో సన్మానించారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి సీటు సాధించినందుకు అభినందించారు. పాఠశాల డైరక్టర్ వనజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాయల కుటుంబానికి పొంగులేటి పరామర్శ



లలితమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి పొంగులేటి

కొణిజర్ల, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాయల పుల్లయ్య, మాజీ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు తల్లి అయిన రాయల లలితమ్మ ఈనెల 3న అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం రాత్రి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ రాయల కుటుంబాన్ని పరామర్శించి, లలితమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాయల పుల్లయ్యతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజీ ఎంపీపీ గోసు మధు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, కోసూరి శ్రీనివాసరావు, చల్లగుండ్ల సురేష్, మోష, రావు, మూడు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎంజేపీ విద్యార్థి

బోనకల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): ఖమ్మంలో శనివారం జిల్లా పాఠశాల క్రీడా కమిటీ(ఎస్‌జీఎఫ్‌కె) ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 విభాగం బాలబాలికల జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాల విద్యార్థి ఏ. అక్షయ్ కుమార్ ఎంపికయ్యాడు. దింతో ఆర్‌సీవో రాంబాబు, ప్రిన్సిపాల్ లింగం జ్యోతిర్మయి, పీఈటీ బ్రహ్మాచారి, పాఠశాల సిబ్బంది విద్యార్థికి అభినందనలు తెలిపారు.



అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి

న్యాయవాదులు సరైన సలహాలు ఇవ్వాలి

» హైకోర్టు విశ్రాంత న్యాయాధికారి శివశంకరరావు

ఖమ్మంలీగల్,అక్టోబరు11(ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు క్లయింట్లకు సరైన సలహాలు ఇవ్వాలని హైకోర్టు విశ్రాంత న్యాయాధికారి బి.శివశంకరరావు పేర్కొన్నారు. జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని ఓ ఫంక్షన్‌హాల్లో ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్, మార్కింగ్ ఆఫ్ డాక్యుమెంట్స్‌అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా(గెస్ట్‌లెక్చరర్) హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులు చట్టపరమైన సూత్రాలను లోతుగా అధ్యయనంచేసి, ప్రాపర్టీ బదిలీల్లో జరిగే పొరపాట్లను నివారించేలా ఆస్తి బదలాయింపు చట్టంపై సమగ్రంగా కేసులను వివరించారు. రాష్ట్ర బార్‌కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. న్యాయవాదులు ప్రతీ కేసు వాదనలో నైతికత, నిజాయితీ ప్రాధాన్యం ఉండాలని సూచించారు. ఖమ్మం రెండోఅదనపు జిల్లా న్యాయాధికారి వెంపటి అపర్ణ మాట్లాడుతూ.. సరైన డాక్యుమెంట్లను సాక్ష్యాలుగా సమర్పించడం ద్వారా కేసు ఫలితంపై కీలక పాత్ర పోషిస్తుందన్నారు. బార్‌కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు యువ న్యాయవాదులకు చట్ట పరిజ్ఞానాన్ని పెంచుతాయన్నారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నవీన్ చైతన్య అధ్యక్షత వహించారు. సెమినార్‌లో సత్తుపల్లి బార్ అధ్యక్షుడు మల్లెపూల వెంకటేశ్వరరావు, మధిర బార్‌అధ్యక్షుడు బోడెడ్ల పుల్లారావు, ఐలుబాధ్యులు మందడపు శ్రీనివాసరావు,ఏడునూతల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకట్,గద్దల దిలీప్, వెంకటేశ్వర్లు, బ్రహ్మం,పాగోలుకిషోర్ సీనియర్, జూనియర్,న్యాయవాదులు పాల్గొన్నారు.

మిడ్డేమీల్స్ వర్కర్లకు రూ.10వేల వేతనం ఇవ్వాలి



ప్రసంగిస్తున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి

తల్లాడ, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం వారికి నెలకు రూ.10వేల వేతనం చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి డిమాండ్ చేశారు. శనివారం తల్లాడలోని జీఎస్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు మహదేవలక్ష్మి, తాళపరి లక్ష్మి అధ్యక్ష వర్గంగా యనియన్ ఖమ్మం జిల్లా రెండో మహాసభ జరిగింది. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 54వేల మంది మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్నారన్నారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల సందర్భగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన పథకం వర్కర్లకు నెలకు రూ.10వేల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంతవరకు ఆ హామీ ఊసు ఎత్తకపోవడం అన్యాయమన్నారు. అంగన్‌వాడీలకు ఇస్తున్నమాదిరిగా మధ్యాహ్న భోజన పథకానికి కూడా కోడిగుడ్లతోపాటు నిత్యావసర సరుకులు కందిపప్పు, చింతపండు, నూనె, గ్యాస్‌ను ప్రభుత్వమే నేరుగా అందించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లించే జీతాలతోపాటు బిల్లులన గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్‌లోకి జమచేయాలన్నారు. సభలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు మాట్లాడుతూ.. ఒక్కో విద్యార్థికి రూ.5.5పైసల నుంచి రూ.9.11వరకు ఇస్తున్నారని, బయట హోటల్‌లో భోజనం చేస్తే రూ.120 ఉంటుందని ఒకవైపు పౌష్టికాహర లోపాన్ని రూపుమాపడానికి ఈపథకం అమలు చేస్తున్నామని చెబుతూనే కేవలం రూ.11లవ్యయంతో పౌష్టికాహార లోపాన్ని ఏవిధంగా తీరుస్తారో అధికారులే వివరించాలన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.25లు చెల్లించాలని డిమాండ్ చేశారు. మహాసభలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదే లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షుడు రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షుడు గుండెపోగు మల్లేష్, వేము రాంబాబు, బీకేఎంయు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు దండు ఆదినారాయణ, మద్దోజు శ్రవణ్, సీపీఐ తల్లాడ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నాయకులు దయాకర్, తెలగారపు రామారావు, కర్నాటి బసవయ్య, రహమతులా పాల్గొన్నారు.

కంపుకొడుతున్న ద్వారకాపురి కాలనీ

» డంపింగ్ యార్డులు పాత ఎన్టీఆర్ కాలువ

» డెంగ్యూ, విషజ్వరాల భారిన ప్రజలు

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): 100రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని 23వార్డులను పరిశుభ్రతకు కేరాఫ్ అడ్రస్‌లా మార్చడంతో ఈ సీజన్‌లో విషజ్వరాల సంఖ్య అతి తక్కువగా నమోదయ్యాయి. కానీ కొందరి నిర్లక్ష్యం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతుంటే ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేలా వీరి వైఖరి కనిపిస్తోంది. సత్తుపల్లిలో సేకరించిన చెత్తను 12కిలోమీటర్ల దూరంలోని కొమ్మేపల్లిలో కేటాయించిన డంపింగ్ యార్డులో వేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా మునిసిపల్ ట్రాక్టర్ డ్రైవర్లు కొత్తూరు డంపింగ్ యార్డు, స్థానిక పాత ఎన్టీఆర్ కాలనీలో యదేచ్ఛగా పడేస్తున్నారు. అదేవిధంగా పిచ్చిమొక్కలు ఏపుగా పెరడంతో దోమలు, విషపాములతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో సమీపంలోని ద్వారకాపురి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ వాసులు అనారోగ్యాలకు గురవుతున్నారు. తాజాగా ద్వారకాపూరి కాలనీ రోడ్ నెంబర్ 3లో నివాసం ఉంటున్న కుటుంబాలకు చెందిన పదుల సంఖ్యలో చిన్నారులు విషజ్వరాలకు గురై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. అదేవిధంగా మస్తాన్‌బీ, చాంద్‌పాషా దంపతుల ఏడు నెలల చిన్నారి మాహిర డెంగీ భారిన పడడంతో కాకర్లపల్లి రోడ్డులోని ఓ చిన్నపిల్లల వైద్యశాలలో చికిత్స అనంతరం సురక్షితంగా ఇంటికి చేరింది. ఇలా లెక్కకు మించిన వారు జ్వరాల బారిన పడుతున్నారని సమీప ప్రాంత ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా వీధి కుక్కలు, కోతులు, పశువులు ఆ చెత్తను తీనేందుకు వచ్చి చిందరవందర చేయడంతోపాటు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇదే విషయమై మునిసిపల్ కమిషనర్ కొండ్రా నర్సింహాను వివరణ కోరగా సంబందిత ట్రాక్టర్ డ్రైవర్‌పై చర్యలు తీసుకుని మరలా చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటామని, పిచ్చిమొక్కలను తీసివేసి శుభ్రం చేయిస్తామని, స్థానికులు సైతం చెత్తాచెదారం, కొబ్బరిబోండాలు, ఈ-వేస్ట్ వేయకుండా ఉండి పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని కోరారు.



పాత ఎన్టీఆర్ కాలువలో చెత్తాచెదారం



పాత ఎన్టీఆర్ కాలువలో చెత్తను డంప్‌చేస్తున్న మునిసిపాలిటీ ట్రాక్టర్

రాయనపేటలో చోరీకి విఫలయత్నం.. కేసు నమోదు

బోనకల్, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాయనపేట గ్రామంలో శనివారం పట్టపగలు ఓ మహిళ ఇంట్లోకి చొరబడి చోరీ చేసేందుకు విఫలయత్నం చేసి పట్టుబడింది. ఈ సంఘటన పై బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ పొదిలి వెంకన్న కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. మధిర మండలం మడుపల్లి గ్రామానికి చెందిన మునగాల మల్లేశ్వరి ప్లాస్టిక్ సామగ్రి సేకరించే పనిలో భాగంగా రాయనపేట గ్రామానికి వచ్చింది. యంగల వెంకటేశ్వర్లు ఇంటికి తాళం వేసి ఉండడాన్ని చూసింది. ఇనుప రాడ్‌తో తాళాన్ని పగులగొట్టి ఇంట్లో సామాగ్రిని చోరి చేస్తున్న క్రమంలో గ్రామస్థులు చూసి పట్టుకున్నారు. ఇంటి యజమాని వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు చోరియత్నం కేసు నమోదైంది.

ఎండీఎం కార్మికుల సంఘంలో సత్యవతి, వెంకటలక్ష్మికి స్థానం



కల్లూరు, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): తల్లాడలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా మహాసభలో కల్లూరు నుంచి పాగా సత్యవతి, కంభంపాటి వెంకటలక్ష్మిలకు జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించారు. మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్‌లో జిల్లా ఉపాధ్యక్షురాలుగా సత్యవతి, సహాయ కార్యదర్శిగా వెంకటలక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యక్షుడు వేము రాంబాబు, సీపీఐ మండల కార్యదర్శి దామల దయాకర్‌లు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముందుకు సాగాలి: సండ్ర



సత్యనారాయణతో మాట్లాడుతున్న సండ్ర

సత్తుపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ దండు ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం సత్తుపల్లిలో ఆయన పర్యటించి ముఖ్య కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా గాంధీనగర్‌లో నూతన వధూవరులతో పాటు వస్త్రలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. జలగం నగర్‌లో విద్యుత్ షాక్‌కు గురైన కాలం సురేష్‌ను పరామర్శించిన అనంతరం ఇటీవల మృతిచెందిన విద్యాభారతి కళాశాల నిర్వహకులు మందడపు సత్యనారాయణ మాతృమూర్తి శేషమ్మ, బైగాని చెన్నారావు, మడికి సోమమ్మ కుటుంబ సభ్యులను కలుసుకుని ఓదార్చారు. ఆయన వెంట కూసంపూడి మహేష్, గుండ్ర రఘు, అద్దంకి అనిల్, చాంద్‌పాషా, అంకంరాజు, ప్రకాష్‌రావు, జొన్నలగడ్డ కృష్ణ, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, యాసా రాంబాబు, మిద్దే శ్రీను, బాబు, సాంబ ఉన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు

మధిర, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్‌ను వెంటనే ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగులు శనివారం మధిర తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. 2024 మార్చి నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగుల పెన్సనరీ బెనిఫిట్స్ గ్రాట్యూటీ, సీపీపీ, దాచుకున్న జీపీఎఫ్, జీఐఎస్, ఎర్న్‌డ్ లీవ్స్ ఇతరు అలయన్స్ చెల్లించాలని వినతిపత్రంలో కోరారు. రిటైర్డ్ అయి రెండు సంవత్సరాలు అవుతున్న రిటైర్ బెనిపిట్స్ రాక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, పెన్సనర్స్ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సాంబయ్య, మీరాఖాన్, నాయకులు అనుమోలు భాస్కర్‌రావు, చాగంటి సూర్యనారాయణ, ప్రభాకర్ రావు, దనిశెట్టి భాస్కర్‌రావు, కస్తూరిభాయి, దేవమని పాల్గొన్నారు.

16న సీఐటీయూ పెనుబల్లి మండల మహాసభ

» రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల

పెనుబల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): సీఐటీయూ పెనుబల్లి మండల మహాసభ వీఎంబంజర్‌లో ఈనెల 16వతేదీన జరుగుతుందని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు తెలిపారు. శనివారం సీఐటీయూ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని వీటివలన కార్మికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వీటిని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు చీపు వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, చిట్టిమోదుల కృష్ణ, చందు, క్రాంతి, కొప్పుల కృష్ణ వంగా కృష్ణ, శాంతకుమారి, రవీంద్ర పాల్గొన్నారు.

సుబాబుల్ మొక్కలకు పెరిగిన డిమాండ్

కారేపల్లి, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో పలువురు రైతులు పంటల మార్పిడి విధానంపై దృష్టిపెడుతున్నారు. పత్తి, మిర్చి వంటి పంటలు సాగుచేస్తూ అనుకున్నంత దిగుబడులు సాధిస్తున్నా అందుకు తగ్గ గిట్టుబాటు ధర సాధించలేక పోతున్నారు. దీంతో పంట మార్పు సాగుపై దృష్టిపెడుతూ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న పంటలను ఎంచుకుని ముందుకు సాగుతున్నారు. సుబాబులు, పామాయిల్, జామాయిలు వంటి పంటలసాగు చేపడుతున్నారు. గతంలో సుబాబులుకు ధర సరిగా లేకపోవడంతో చాలమంది రైతులు పంటను వదిలి వేశారు. అయితే రైతులు సుబాబులు సాగుచేస్తుండడంతో ఐటీసీ కంపెనీవారు మొక్క 50పైసలకు విక్రయించేవారు. సాగు డిమాండ్ పెరుగుతుండడంతో మొక్క రేటు కూడా భారీగా పెంచుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఒక మొక్క రూ.2కు అమ్ముతున్నారు. దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. మొక్క ధర తగ్గించాలని కోరుతున్నారు. గతంలో భద్రాచలం నుంచి ఐటీసీ కంపెనీ వారు రైతులకు పంపిణీ చేసేవారు కానీ ఇప్పుడు మండలంలోనే నర్సరీలలోనే మొక్కలను పెంచి విక్రయిస్తున్నారు.



నర్సరీలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న సుబాబుల మొక్కలు

ఏఐసీసీ పరిశీలకుడిని కలిసిన ప్రముఖులు



మహేందర్‌ను కలిసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా, అక్టోబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపిక కోసం నియమితులైన ఏఐసీసీ పరిశీలకుడు మహేందర్, టీపీసీసీ కోఆర్డినేటర్స్ శ్రవణ్‌కుమార్, రవళిరెడ్డి, రాజీవ్‌రెడ్డిలను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల కృష్ణప్రసాద్, వైరా, కొణిజర్ల, ఏన్కూరు, సింగరేణి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణ, స్వర్ణ నరేందర్, తలారి చంద్రప్రకాష్, మాలోతు విఘ్నేష్ తదితరులు మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో ఉన్నారు.

మహేందర్‌ను కలిసిన కట్ల

డీసీసీ అధ్యక్షుడి ఎంపిక కోసం ఖమ్మం జిల్లా పరిశీలకుడిగా నియమితులైన కె.మహేందర్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయమైన సంజీవరెడ్డి భవన్‌లో రేణుక వర్గానికి చెందిన రంగారావు మహేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కట్ల సంతోష్, నాగరాజు పాల్గొన్నారు.

